Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 182 విశాఖపట్నం, 01 మే 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ లోక్ సభకు 33, అసెంబ్లీలకు 101 మంది పోటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నామినేషన్ల ప్రక్రియను పూర్తి పారదర్శక విధానాల మధ్య అత్యంత విజయవంతంగా నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లి ఖార్జున పేర్కొన్నారు. పరిశీలన, ఉపసంహ రణ ప్రక్రియల అనంతరం విశాఖపట్టణం లోక్ సభ స్థానంలో 33 మంది, అసెంబ్లీల బరిలో 101 మంది వెరసి మొత్తం 134 మంది పోటీలో ఉంటున్నారని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియను విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు పోలింగ్ పర్సనల్, మైక్రో అబ్జర్వర్లకు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో నిర్వహించామని వెల్లడించారు.

జాయింట్ పోలీసు కమిషనర్ ఎన్. ఫక్కీరప్పతో కలిసి మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో విలే కరుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లా లో చేపడుతున్న చర్యలను వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని దానిలో భాగంగా ఇప్పటి వరకు వస్తు,

(మిగతా 2లో)

## ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల



**అమరావతి:** ఏపీ ఎన్నికలకు తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొచ్చినట్లు చెప్పారు. మ్యానిఫెస్టో అమలుకు కేంద్రం సహకారం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు.

రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు." పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచారు. ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు మళ్లించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందుకొచ్చింది" అని పవన్ తెలిపారు.

**మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.** దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకూ ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి. యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి

(మిగతా 2లో)

## 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్ల లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ సాధించి తీరుతుందని, కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారంనాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

**అమేథీ, రాయబరేలిలోనూ గెలుస్తాం**

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ పొత్తు ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ధి పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పస లేదని, తాము అమేథీ, రాయబరేలిలో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**దక్షిణాదిలో బీజేపీ అవకాశాలపై..**

దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి పాపులారిటీకి తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో

(మిగతా 2లో)

## వైఎస్ పేరును జగనే ఛార్జిషీట్‌లో చేర్పించారు : షర్మిల



**రావులపాలెం:** ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ ఓడిందంటే.. నేరం గెలిచిందని అర్థమని పేర్కొన్నారు. రావులపాలెంలో ఆమె మీడియాతో మాట్లాడారు. "ధర్మానికి, డబ్బుకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్సేనని ఆరోపిస్తున్నారు. ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే ఏఏజీ సుధాకర్‌రెడ్డి చేర్పించారు. మూడు కోర్టుల్లో పిటిషన్లు వేయించారు. సుధాకర్‌రెడ్డి పిటిషన్ల మేరకే వైఎస్ఆర్ పేరును సీబీఐ ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ఆ కేసుల నుంచి జగన్ బయటపడాలంటే ఆయన పేరును ఛార్జిషీట్‌లో చేర్చాలనేది వారి ఉద్దేశం. కుమారుడై ఉండి కూడా తండ్రి పేరును చేర్పించారు. ఇలా ఎవరైనా చేస్తారా?ఎంత దుర్మార్గమిది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారు. తండ్రి పేరు ఛార్జిషీట్‌లో చేర్పించిన దుర్మార్గం గురించి ఆంధ్రా ప్రజలు ఆలోచించాలి. గత ఐదేళ్లుగా.. జగన్ రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ చేతిలో ఉంది" అని షర్మిల మండిపడ్డారు.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఏయు ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతులతో ఆయన సమావేశం అయ్యారు.

ముందుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా పునరుద్ధరణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ విభాగాధిపతులు, ఆచార్యులు, సిబ్బంది సహకారంతో ఇది సాకారం అయిందని చెప్పారు. రానున్న ఏడాది కాలంలో నిర్వహించాల్సిన పలు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. అటానమస్ హోదా పునరుద్ధన ఫలితంగా నూతన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతివిభాగం, ప్రతి ఆచార్యుడు కొన్ని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వ్యక్తిగత, కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు, విభాగాధిపతులు, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సూపర్ పవర్ కావాలని కలలుకంటుంటే.. మనం అడుక్కుంటున్నాం: పాక్ నేత




ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని అతివాద ఇస్లామిక్ నాయకుడు మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ సోమవారం జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ భారత్ అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు. పరోక్షంగా న్యూఢిల్లీ గురించి ఆయన ప్రస్తావిస్తూ"పొరుగు దేశంతో మనల్ని పోల్చుకోండి. రెండూ ఒకే రోజు స్వాతంత్ర్యం పొందాయి. కానీ, నేడు వారు సూపర్ పవర్ కావాలని కలలు కంటున్నారు. మనమేమో దివాలా తీయకుండా ఉంటే చాలని ప్రయత్నిస్తున్నాము"అని పాక్ ఆర్థిక పరిస్థితిపై వ్యాఖ్యానించారు. తమ దేశం దివాలా తీయకుండా ఉండేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ.ఎం.ఎఫ్)ని వేడుకుంటోందన్నారు.

పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సైతం గతంలో ఇదే విధంగా భారత్ అభివృద్ధిని కొనియాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఓ వైపు వారు చంద్రయాన్‌లు, జీ20 సమావేశాలు జరుపుతుంటే..పాక్ మాత్రం ప్రపంచం ముందు అడుక్కుంటోంది. భారత్ వలే అభివృద్ధిని పాక్ ఎందుకు సాధించలేకపోయింది. దీనికి బాధ్యులు ఎవరు?"అని అప్పట్లో ఆయన ప్రశ్నించారు.

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాక్‌కు మరో 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎగ్జిక్యూటివ్ బోర్డు మంగళవారం ఆమోదముద్ర వేసింది. 3 బిలియన్ డాలర్ల ప్యాకేజీపై పాకిస్థాన్, ఐఎంఎఫ్ మధ్య జరిగిన ఒప్పందం ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలోనే చివరి విడతగా

(మిగతా 2లో)




## నేను బతికున్నంత కాలం రాజ్యాంగాన్ని కాపాడతా : మోదీ



రాజ్యాంగం పట్ల తనకున్న గౌరవంపై కాంగ్రెస్ శంకించాల్సిన అవసరం లేదని పిఎం మోదీ జహీరాబాద్ సభలో అన్నారు. 'రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హేళన చేసింది. ఓట్ల కోసం ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇచ్చింది. నేను రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా భావిస్తాను. సీఎంగా ఉన్నప్పుడు ఏనుగుపై రాజ్యాంగాన్ని పెట్టి ఊరేగించాను. నేను బతికున్నంత కాలం రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను కాపాడతాను' అని తెలిపారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### విశాఖ లోక్ సభకు 33, అసెంబ్లీలకు 101 మంది పోటీ

ధన రూపేణా రూ.13.41 కోట్ల నగదును జప్తు చేశామని తెలిపారు. నియమావళి ఉల్లంఘనకు సంబంధించి 82 ఘటనల్లో కేసులు నమోదు చేశామని, నిబంధనలు అతిక్రమించిన 71 ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని, 28 మందిపై ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశామని వివరించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఘటనల్లో రాజకీయ పార్టీలపై 54 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేశామన్నారు. కంప్లైంట్ రిడ్రెస్సల్ సెల్ ద్వారా సాధారణ పౌరులకు సంబంధించిన 61 కేసుల్లో 57 కేసులను పరిష్కరించామని, నాలుగు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సింగిల్ విండో డెస్కు ద్వారా 351 దరఖాస్తులు రాగా 276కి నిర్ణీత కాలంలో అనుమతులు జారీ చేశామని, 53 ఇతర అంశాలకు సంబంధించినవి అని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు.

**మే 7,8,9వ తేదీల్లో హోం ఓటింగ్**

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి మే నెల 7 , 8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని, ఒక వేళ ఆ రెండు తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరొకసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 1,523 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

**మే 5,6,7,8వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్**

ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి మే నెల 5, 6, 7వ తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. మే నెల 7, 8 తేదీల్లో పోలీసు, రవాణా, ఇతర ఎసెన్సియల్ సర్వీసెస్ విభాగాలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఓటింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. మొత్తం 11,221 మంది దరఖాస్తు చేసుకున్నారని, సంబంధిత ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈ జిల్లాలో పని చేస్తున్న వారి కోసం, ఇతర జిల్లాలకు చెంది ఇక్కడ పని చేస్తున్న వారి (5,626 మంది) కోసం ఏయూలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

ఇదిలా ఉండగా ఏప్రిల్ 25వ తేదీ నాటికి జిల్లాలో 20,12,373 మంది ఓటర్లు నమోదయ్యారని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తెలిపారు. పోలీసు జాయింట్ కమిషనర్ పోలీసు విభాగం తరఫున జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో ఐదు చెక్ పోస్టుల ద్వారా నిత్యం తనిఖీలు చేస్తున్నామని, సుమారు ఆరు వేల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు.

### ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల

కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా. 'తల్లికి వందనం' కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం. రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం. ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి జాగా ఇస్తాం. ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం. ఇసుక ఉచితం. భూ హక్కు చట్టం రద్దు. సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం. వారిక వ్యతిరేకంగా తెచ్చిన 217 జీవో రద్దు. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం. చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం. వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు, పెంచిన పింఛను ఏప్రిల్-2024 నుంచి అమలు. బీసీలకు 50 ఏళ్లకు నెలకు రూ.4వేల పింఛను. రాజధానిగా అమరావతి కొనసాగింపు. కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ. ఎన్డీయే తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు. ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తాం. ఔట్‌సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తాం. వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం. కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు. అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం చేస్తాం. దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు. వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు. స్వర్ణకారుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్. ఇబ్బందుల్లో ఉన్న చేనేత, మరమగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

### 400 సీట్ల లక్ష్యం సాధిస్తాం: రాజ్‌నాథ్ సింగ్

తాను పర్యటించానని, ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు.

**రిజర్వేషన్ వివాదంపై..** భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంతర్భాగమని, అవి యథాతథంగా కొనసాగుతాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ''రిజర్వేషన్లు ఉన్నాయి, అలాగే ఉంటాయి'' అని ఆయన స్పష్టం చేశారు.

**లక్నో నుంచి పోటీ...** రాజ్‌నాథ్ సింగ్ తాజా లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈనెల 29న ఆయన నామనేషన్ వేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా రాజ్‌నాథ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. లోక్‌సభ 5వ విడత ఎన్నికల్లో భాగంగా మే 20న లక్నోలో పోలింగ్ జరుగనుంది. ఒకప్పుడు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ప్రాతినిధ్యం వహించిన లక్నో నియోజకవర్గంలో రాజ్‌నాథ్ వరుసగా మూడోసారి గెలుపును ఆశిస్తున్నారు. లక్నో నుంచి ఆయనపై సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు.

### భారత్ సూపర్ పవర్ కావాలని కలలుకంటుంటే.. మనం అడుక్కుంటున్నాం: పాక్ నేత

రుణాన్ని మంజూరుచేసేందుకు అంగీకారం లభించింది. కాగా.. ఒప్పందంలో భాగంగా ఇప్పటికే పాక్ రెండు విడతల్లో 1.9 బిలియన్ డాలర్లను అందుకుంది.

### నేటి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం కోరం సభ్యులు లేని కారణంగా వాయిదా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి నేడు జరగవలసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మరియు స్థాయీ సంఘాల సమావేశాలు కోరం సభ్యులు లేని కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. పోలినాయుడు తెలిపారు.

# స్థానికులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం లో స్థానికున్ని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజక వర్గ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు ( హాసిని వర్మ) అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేల కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది.దీనిలో భాగం గా మంగళవారం ఆయన పార్టీ నాయకుల తో కలిసి ఉదయం మండలం లో తాళ్ళవలస, పరిసర ప్రాంతాలు, మధ్యాహ్నం 8 వ డివిజన్ పరిధి ఎండాడ, సాగర నగర్, ఋషికొండ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వివరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2009 తరువాత స్థానికేతరులు భీమిలి ఎం ఎల్ ఏ లు గా ఎన్నిక అవ్వడం వల్ల భీమిలి నియోజక వర్గం లో ఎక్కడా అభివృద్ధి జరగక ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అదే స్థానిక అభ్యర్థి అయితే నియోజక వర్గ ప్రజల బాధలు, సమస్యలు తెలుస్తాయని,అలాగే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. కావున స్థానికుడిని అయిన తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదం మహేష్, పార్టీ కి చెందిన మత్స్యకార ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

భీమిలి జోన్ 3 వ డివిజన్ నేరెళ్ల వలస, బోయవీధి, నరసింహస్వామి దేవాలయ ప్రాంగణం తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ భీమిలి అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు( హాసిని వర్మ) తరుపున అతని భార్య, మహిళా నాయకురాలు అడ్డాల స్వప్న వర్మ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భం గా ఆమె కాంగ్రెస్ మేనిఫెస్టో ను వివరిస్తూ, స్థానికుడైనా తన భర్త హాసిని వర్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో మహిళా నాయకులు అడ్డాల సుహాసిని ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహాంజలి సేవలు ప్రశంసనీయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ విదేశాల్లో స్నేహాంజలి సంస్థ ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించిందని విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత సూరపునేని విజయ్ కుమార్ కొనియాడారు. ఇక్కడ పౌర గ్రంధాలయంలో స్నేహాంజలి సంస్థ (డాన్స్ వింగ్) 15వ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ కుమార్ మాట్లాడుతూ గడచిన 33 ఏళ్లుగా ఈ సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎంతో మంది కళాకారులను తీర్చిదిద్దిన ఘనత సంస్థ అధినేత మూర్తికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో మరింత అగ్రగామిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గౌరవ అతిథులుగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ స్నేహాంజలి సంస్థ అనేక మంది కళాకారులకు జీవం పోసిందన్నారు. తారలు దిగివచ్చిన వేళ కార్యక్రమాన్ని 2007 నుంచి నిరంతరం నిర్వహించి ఎంతో మంది సినీనటులను నగరానికి పరిచయం చేయడం జరిగిందన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం ఆయన సతీమణి శైలజ, కుమారులు సత్యనారాయణ, బాలు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో మలసియాతో పాటు అనేక నగరాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి నగర పేరు ప్రతిష్టలను నిలిపారన్నారు. జబర్దస్త్ నటుడు చదలవాడ రమేష్ బాబు(రమేష్), గీత్ సంగీత్ అధినేత మహ్మద్ అలీఖాన్, సినీనటుడు ధనుంజయ్, ఇతర ప్రముఖులు వీరు మామ,రామారావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అలనాటి డాన్స్ బేబి డాన్స్ నటులు మంగల్ తో పాటు పలువురిని ఘనంగా సత్కరించారు. స్నేహాంజలి విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.తారలు దిగి వచ్చిన వేళ కార్యక్రమం తిరిగి ప్రారంభం చేస్తున్నట్లు

సంస్థ నిర్వాహకులు శైలజ తెలిపారు. సత్య నారాయణ, బాలు, అతిథులు పోస్టర్ ఆవిష్కరణ గావించారు.

# లైబ్రేరియన్ ఝాన్సీ రత్నాబాయి సేవలు ఆదర్శనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర సమాచార కేంద్రంలో సుదీర్ఘకాలం లైబ్రేరియన్ గా ఎనలేని సేవలు అందించిన డి.ఝాన్సీ రత్నాబాయి సమాచార కేంద్రానికి, సమాచార శాఖకు మంచి గుర్తింపు తెచ్చారని ఆర్.జే.డి. వి.మణిరామ్ ప్రశంసించారు. మంగళవారం సమాచార కేంద్రంలో నిర్వహించిన ఝాన్సీరత్నాబాయి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ 32 సం.ల సర్వీసులో ఆమె ఎల్లప్పుడూ సంయమనంతో విధులు నిర్వహించే వారని తెలిపారు. విశాఖలో ఆర్.టి.సి. కాంప్లెక్స్ లో రాష్ట్ర సమాచార కేంద్రం వున్న సమయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, డాక్టరేట్ చేసేవారికి, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అవసరమైన విజ్ఞాన గ్రంథాలు, చారిత్రక, సామాజిక, విషయాలకు సంబంధించిన సమాచారాన్ని, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో వుంచి అందరి మన్ననలను పొందారని తెలిపారు. ఆమె మౌనంగానే తన విధులను నిర్వర్తిస్తూ అవసరమైన వారికి విజ్ఞాన విషయాలను అందజేయడం ఆమె నైజమని కొనియాడారు. విశ్రాంత జె.డి. పైడి గోవిందరావు మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని, రాష్ట్ర సమాచార కేంద్రంలో ఎంతో మంది అధికారుల వద్ద విధులు నిర్వర్తించి వారందరి మన్ననలను ఝాన్సీ పొందారని కొనియాడారు. విశ్రాంత ఆర్జేడీ ఆర్.త్యాగరాజు, విశ్రాంత ప్రాంతీయ సమాచార ఇంజనీరు పి. వెంకటప్పారావు, విశ్రాంత ఉప సంచాలకులు ఎ.బాబ్జి ఈ సందర్భంగా ఝాన్సీ సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఉప సంచాలకులు ఎస్.వి.రమణ, విజయనగరం ఏడి డి.రమేష్, అనకాపల్లి డిపిఆర్ వో డి.సాయిబాబా, పర్యవేక్షకులు జి.వి.ఎస్.ప్రసాదు తదితరులు ఝాన్సీ విధులపట్ల చూపించిన అంకిత భావాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం లైబ్రేరియన్ ఝాన్సీ రత్నాబాయి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, విజయనగరం, పాడేరు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల సమాచార శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి నేతలకి బ్రహ్మరథం పడుతున్న ఉపాధి కూలీలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గంలో బుచ్చయ్య పేట మండలంలో మంగళవారం ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో చింతపాక కరక తురకలపూడి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ కూలీలు ప్రతి చోట ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతు తెలపారు. ప్రచారంలో భాగంగా బాబు సూపర్ సిక్స్ పథకాలపైన అభ్యర్థుల గుర్తులు పట్ల ఓటర్లకు అవగాహన కల్పించారు.

### తీహార్ జైల్లో కేజ్రీవాల్‌ను కలిసిన పంజాబ్ సీఎం భగవంత్ మాన్

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేజ్రీవాల్ ఆరోగ్యంగానే ఉన్నారని, ఇన్సులిన్ తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఢిల్లీ సీఎం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

పంజాబ్‌లో గోధుమల ఉత్పత్తి, విద్యుత్ సరఫరా తదితర అంశాల గురించి కేజ్రీవాల్ తనను అడిగినట్లు చెప్పారు. పంజాబ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన 158 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ క్లియర్ చేశారని చెప్పడంతో ఆ మాట విని ఎంతగానో సంతోషించినట్లు చెప్పారు. ఇటీవల తాను గుజరాత్‌లో పర్యటించిన విషయాన్ని కేజ్రీవాల్‌కు చెప్పానన్నారు. ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలు ఆయన సందేశం ఇచ్చారన్నారు.

**పంచాంగం**

బుధవారం 01-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి రా. 12.54 |
| నక్షత్రం | : శ్రవణం రా. 12.37 |
| వర్జ్యం | : తె. 04.26 ల 05.56 |

## భీమిలి న్యాయవాదుల సంఘము అధ్యక్షునిగా పార్వతీశం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి న్యాయవాదుల సంఘము అధ్యక్షునిగా(2024-25) సీనియర్ న్యాయవాది ఎంవి పార్వతీశం ఎన్నికయ్యారు. స్థానిక న్యాయవాదుల సంఘ కార్యాలయం లో జరిగిన ఎన్నికలో ఆయన అధ్యక్షునిగాను, కార్యదర్శిగా కె ఎస్ ఎం సుధాకర్, కోశాధికారిగా ముమ్మిడిశెట్టి సునీల్, ఉపాధ్యక్షునిగా బమ్మిడి సూర్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా బిసూర్య ప్రకాష్ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది ఎస్ వాయినందన వ్యవహరించారు. కాగా నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

## పవన్ వారాహి యాత్రను విజయవంతం చేయండి



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా యలమంచిలి నియోజకవర్గములో అచ్యుతాపురం కూడలిలో నేడు జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టబోయే వారాహి యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ కోరారు. మంగళవారం నాడు అచ్యుతాపురంలో గల ఆయన నివాసంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం జంక్షన్ లో వారాహి వాహనం నుంచి ఎన్నికల ప్రచారం చేస్తారు కనుక కూటమి పార్టీలైన బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో పాటుగా నియోజకవర్గములో గల ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, నియోజకవర్గ జనసేన ఎన్నికల పరిశీలకులు పేడాడ రవి కుమార్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జనపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తయింది. జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పర్యవేక్షణలో చినగదిలిలోని ఈవిఎంల గోదాము వద్ద వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ కార్యక్రమం మంగళవారం ఉదయం జరిగింది. ఈ నెల 29న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికావడంతో దక్షిణ నియోజకవర్గ బరిలో 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు అంచనా వేశారు. ఈ నెల 12,13న నిర్వహించిన మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ప్రతి పోలింగ్ స్టేషనుకు ఒక బ్యాలెట్ యూనిట్ అవసరమని తొలుత భావించినప్పటికీ, ప్రస్తుతం దక్షిణ నియోజకవర్గంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరం కానుండటంతో 20 శాతం రిజర్వుతో కలిపి 284 బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అధికారులు భావించారు. ఇందుకు సంబంధించి చినగదిలి ఈవిఎం గోదాములో రిజర్వులో నుంచిన బ్యాలెట్ యూనిట్ల నుంచి దక్షిణ నియోజకవర్గానికి అవసరమైన ఈవిఎంలను పొందేందుకు సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు ఈవిఎంల నోడల్ అధికారి టి.ప్రవీణ, దక్షిణ నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 01-05-2024


## నర్మదా పుష్కరాలు

భారతదేశంలోని పన్నెండు పవిత్ర నదులలో ఒకటైన నర్మదా నదిని పూజించడానికి మరియు శుద్ధి చేయడానికి అంకితం చేయబడిన ముఖ్యమైన భారతీయ పండుగ. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకుంటారు, ఇందులో నదీతీరాలు మరియు పవిత్ర స్థలాలలో ఆచారాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి సంగీతం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

ఈ కాలంలో, నర్మదా నదిలో స్నానం చేయడం మరియు దానధర్మాలు చేయడం వల్ల అపారమైన ఆధ్యాత్మిక పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ పండుగ బృహస్పతి నిర్దిష్ట రాశిచక్ర చిహ్నాలలోకి ప్రవేశించడంతో సమానంగా ఉంటుంది, నది వెంబడి ఏయే ప్రాంతాలు ప్రత్యేకించి ఆచారాలకు అనుకూలంగా ఉంటాయో ప్రభావితం చేస్తుంది.

**ప్రాముఖ్యత**

నర్మదా నది హిందూ మతంలో లోతైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఇది శివుని యొక్క దైవిక సన్నిధి ద్వారా పవిత్రం చేయబడిందని నమ్ముతారు. నర్మదా పుష్కరాలు నదిని ఉత్సాహంగా ఆరాధించే పవిత్రమైన కాలాన్ని సూచిస్తాయి, భక్తులు తమ పాపాలను ప్రక్షాళన చేయడానికి మరియు దాని పవిత్ర జలాలలో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక పుణ్యాన్ని పొందే అవకాశాన్ని అందిస్తారు. ఈ సమయంలో, నది దైవిక శక్తితో నింపబడిందని, ప్రతి ఆచారాన్ని మరియు అపారమైన సమర్పణను చేస్తుందని నమ్ముతారు.నర్మదా పుష్కరాలు మే 1న ప్రారంభమై మే 12 వరకు కొనసాగుతాయి. ఈ పన్నెండు రోజుల కాలం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది, ప్రతి రోజు భక్తులకు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది.

**నర్మదా పుష్కరాలకు సంబంధించిన ఆలయాలు**

**అమర్కంటక్ ఆలయం** : నర్మదా నది మూలం వద్ద ఉన్న అమర్కంటక్ దేవాలయం అపారమైన మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది.

**ఓంకారేశ్వర్ ఆలయం** : అందమైన ఘాట్లు మరియు దైవిక వాతావరణానికి ప్రసిద్ధి చెందిన ఓంకారేశ్వర్ ఆలయం సుదూర ప్రాంతాల నుండి యాత్రికులను ఆకర్షిస్తుంది.

**చౌబిస్ యోగి ఆలయం** : నర్మదా ఒడ్డున ధ్యానం చేసిన ఇరవై నాలుగు మంది యోగులకు అంకితం చేయబడింది

**చౌబిస్ అవతార ఆలయం** : ఈ ఆలయంలో విష్ణువు యొక్క ఇరవై నాలుగు అవతారాలను సూచించే విగ్రహాలు ఉన్నాయి.

**మహేశ్వర్ ఆలయం** : నర్మదా నది ఒడ్డున ఉన్న మహేశ్వర్ ఆలయం దాని నిర్మాణ వైభవం మరియు ఆధ్యాత్మిక వాతావరణానికి ప్రసిద్ధి చెందింది.

**నర్మదా సిద్ధేశ్వరాలయం** : శివునికి అంకితం చేయబడిన పవిత్ర క్షేత్రం, వారి కోరికలు నెరవేరేలా భక్తులను అనుగ్రహిస్తుందని నమ్ముతారు.

**భోజ్పూర్ శివాలయం** : చారిత్రాత్మకమైన శివాలయం మరియు భారీ శివలింగానికి ప్రసిద్ధి చెందిన భోజ్పూర్ శివాలయ ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రం.

**ఆచారాలు మరియు ప్రార్థనలు**

నర్మదా పుష్కరాల సమయంలో, భక్తులు దైవిక అనుగ్రహం మరియు ఆధ్యాత్మిక శుద్ధి కోసం వివిధ ఆచారాలు మరియు ప్రార్థనలలో పాల్గొంటారు.

**ప్రముఖ ఆచారాలలో కొన్ని:**

**తీర్థ స్నానం** (పవిత్ర స్నానం): నర్మదా నది పవిత్ర జలాల్లో స్నానం చేయడం వల్ల భక్తుల పాపాలు తొలగిపోయి ఆధ్యాత్మిక పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.

**తర్పణ మరియు పిండ దాన:** భక్తులు తమ పూర్వీకుల ఆశీస్సులు మరియు విముక్తిని కోరుతూ ప్రార్థనలు మరియు నైవేద్యాలు సమర్పిస్తారు.

**శ్రద్ధ:** మరణించిన పూర్వీకులను గౌరవించడానికి ప్రత్యేక ఆచారాలు నిర్వహిస్తారు, మరణానంతర జీవితంలో వారి శ్రేయస్సును నిర్ధారిస్తారు.

**భక్తి గానం మరియు ఉపన్యాసాలు** : ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి గానం (భజనలు), మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వృద్ధిని మరియు దైవిక సహవాసాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించబడతాయి.

## ఆడారి విజయంతో మెరుగైన జీవన ప్రమాణాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ విజయంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి అన్నారు. అలాగే ప్రజలకు పూర్తిస్థాయిలో విద్య, వైద్యం అందుబాటులోకి వస్తుందని, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. జీవీఎంసీ 61 వ వార్డు. కార్పొరేటర్ కొణతాల సుధా ఆధ్వర్యంలో రెడ్డి వీధి, గాంధీనగర్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రమా కుమారికి అడుగడుగునా మహిళలు పూలదండలతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారం చేపట్టిన రమాకుమారి స్థానిక మహిళకు జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ప్రజా సంక్షేమ కరపత్రాలను అందజేశారు. 62 వ వార్డులో డెంగ్యూ వ్యాధిగ్రస్తుల సమస్యను అక్కడికక్కడే ఏఎన్ఎం లను పిలిపించి వైద్య సౌకర్యాలు కల్పించారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మెడికల్ సిబ్బందికి ఆమె కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి. విశాఖ వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఆడారి ఆనంద్ ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజవర్గంలో ఏ సమస్య ఉన్న తక్షణమే పరిష్కరిస్తారని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కేబుల్ వాసు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటాం ఆడారి సతీమణి మాలతి**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి అన్నారు.

## ప్రతిభ గలవారికి అవకాశాలు అవే వస్తాయి - సంగీత దర్శకులు గంటాడి కృష్ణ




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతిభ గలవారికి అవకాశాలు వెతుక్కొంటూ వస్తాయని సంగీత దర్శకులు గంటాడి కృష్ణ అన్నారు. వైజాగ్ బీట్స్ ఆధ్వర్యంలో విశాఖ కాన్వెన్షన్ హాల్ లో సోమవారం రాత్రి దక్షిణ భారత స్థాయి 7వ మెగా మ్యూజికల్ ఈవెంట్ కార్యక్రమం జరిగినది. కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన ముందుగా వైజాగ్ బీట్స్ సావనీర్ ను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి 200 మంది గాయకులు దక్షిణాది చిత్రాల్లో మధురగీతాలు ఆలపించడం అభినందనీయం అని అన్నారు. వీరిలో ప్రతిభ గల వారిని గుర్తించి వారికి కొత్త సినిమాల్లో అవకాశం ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన దేముడు వరమిస్తే పాటను నాలుగు భాషల్లో పాడి సభికులను ఉర్రూతలూగించారు. శ్రీకాకుళం లో గల మానసిక వికలాంగుల కేంద్రం కు 15 వేల రూపాయిలను ఆయన విరాళం గా అందజేశారు.చివరిగా గాయకులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమం లో సంస్థ అధ్యక్షురాలు శారదా, రమణ, విజ్జి, శశి, వాణి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గంటా పర్యటన ను విజయవంతం చేయాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3 వడివిజన్ లో గురువారం జరగనున్న కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం కూటమి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయంకూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు స్థానిక గ్రామదేవత నూకాలమ్మ ను దర్శనం చేసుకొని అక్కడనుండి ప్రధాన రహదారి, బోయవీధి, ఎగువ పేట, నేరెళ్లవలస, గొల్ల వీధి, చిన్న బజారు, తోటవీధి, రెల్లి వీధి, గొల్లల పాలెం వరకు ఎన్నికల ప్రచారయాత్ర చేపట్టనున్నారని కావున కూటమి నాయకులు అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశం లో జనసేన నాయకులు అక్కరమాని దివాకర్, బీజేపీ నాయకులు కె రామానాయుడు, సునీత, టీడీపీ నాయకులు మారోజు సత్య ప్రసాద్, శంకర్, చురకల రమణ, మారోజు సంజీవకుమార్, పి యోగీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన పలువురు నాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గజిరెడ్డిపాలెం, వెంకయ్యపాలెం గ్రామాల నుంచి పలువురు టీడీపీ నాయకులు వైసిపిలోకి చేరారు.మంగళవారం నాడు వైసీపీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి ఆధ్వర్యంలో రాంబిల్లి మండలంలో గల ఆయన నివాసంలో చేపల గోవిందు, చిట్టిబాబుల ఆధ్వర్యంలో గజిరెడ్డిపాలెం, వెంకయ్యపాలెం గ్రామాలకి చెందిన వాసుపల్లి రాము,మైలపల్లి బంగారు శెట్టిలు టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 2 ఇల్లు దగ్ధం



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గొండుపాలెం గ్రామంలో విద్యుత్ సర్క్యూట్‌తో 2 పూరిగుడిసెలు (ఇల్లు) దగ్ధం అయ్యాయి. తుపాకుల పార్వతి, తుపాకుల నందిని ఇల్లులోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. సుమారు రెండు ఇళ్లలోనూ 2లక్షల విలువైన ఆస్తినష్టం వాటిల్లింది. కొంతమొత్తం నగదు దగ్ధమైంది.ఘటన స్థలికి చేరుకున్న సబ్బవరం అగ్నిమాపక శకట సిబ్బంది మంటలను అదుపు చేసారు. నిత్యావసర వస్తువులు, చిన్నారుల పుస్తకాలు, సర్వం పూర్తిగా దగ్ధం అయ్యినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన ఘటన స్థలానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేరుకొని భాదితులను పరామర్శించి అర్థిక సహకారం అందించారు. జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకునే దిశగా బాధితుల తరఫున అధికారులను కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, ఉమా శంకర్, బండారు అప్పలపాత్రుడు వాలకాల ముత్యపాత్రుడు ఉన్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌ను ఖచ్చితముగా పాటించడం ద్వారా వారిని రక్షించాలని చెబుతున్న వైద్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ ప్రపంచ ఇమ్యునైజేషన్ వారం (ఏప్రిల్ 24-30) ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ఎక్సపాండెడ్ ప్రోగ్రామ్ ఆన్ ఇమ్యునైజేషన్ (EPI) యొక్క 50వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. ఈ మైలురాయి గ్లోబల్ ఇమ్యునైజేషన్ ప్రయత్నాల వారసత్వాన్ని మరియు గత ఐదు దశాబ్దాలుగా టీకా ద్వారా రక్షించబడిన లెక్కలేనన్ని జీవితాలను కమ్యూనిటీలకు గుర్తు చేస్తుంది. భారతదేశంలో, యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 90% కంటే ఎక్కువ మంది పిల్లలకు రోగనిరోధక శక్తిని విస్తరించడంలో విజయవంతమైంది. మొదటి సంవత్సరంలో కవరేజ్ ఎక్కువగా ఉన్నప్పటికీ, 1వ పుట్టినరోజు తర్వాత డ్రాప్ అవుట్ రేట్లు గణనీయంగా ఉంటున్నాయి. దేశంలో గణనీయమైన సంఖ్యలో పిల్లలకు పాక్షికంగా టీకాలు వేయబడుతున్నాయి.

1-2 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలను పలు వ్యాధుల నుండి రక్షించడంలో టీకా కీలక పాత్ర పోషిస్తుంది. 2000 మరియు 2019 సంవత్సరాల మధ్య తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో 37 మిలియన్ల బాల్య మరణాలను వ్యాక్సినేషన్ నివారించింది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (IAP) ఈ వయస్సు పిల్లలకు ఏడు టీకాలు సిఫార్సు చేస్తోంది, వరిసెల్లా మరియు హెపటైటిస్ A యొక్క మొదటి మరియు రెండవ మోతాదు, మెనింజైటిస్‌చ మరియు MMR యొక్క రెండవ మోతాదు, PCV మరియు DTP హిబ్ IPV యొక్క బూస్టర్ మోతాదులు మరియు వార్షిక ఫ్లూ మోతాదును కూడా సిఫార్సు చేస్తుంది.

విశాఖపట్నంలోని ఓమ్ని ఆర్ కె ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్, మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ రాధాకృష్ణ కందుల మాట్లాడుతూ "తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని నిర్వహించటం లో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంటారు.

## అత్యున్నత భద్రత ప్రమాణాలతో స్కోడా కార్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సరికొత్త కాంపాక్ట్ SUV అయినటువంటిరీపర్బ్ యొక్క ప్రకటనను అనుసరిస్తుంది

భారతదేశంలో ప్రీమియం మరియుభద్రతా పరంగాఅత్యుత్తమ కార్లు అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది స్కోడా స్కోడా అంటేనే నమ్మకమైన బ్రాండ్ అలాంటి ఈ బ్రాండ్ నుంచి 2022 అక్టోబర్ లో కుషాక్ ఎస్ యువీవచ్చింది. ఆతర్వాత 2023 ఏప్రిల్ లో స్లావియా సెడాన్ వచ్చింది. ఈ రెండు కార్లు భద్రతా ప్రమాణాల పరంగా అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు ఆ భద్రతా ప్రమాణాలను మరింత పెంచేందుకుస్కోడా ఆటో ఇండియా నడుంబిగించింది అందులో భాగంగా కుషాక్ మరియు స్లావియాలోని అన్ని వేరియంట్ లలో ఆరు ఎయిర్బ్యాగ్ లను ప్రవేశపెట్టి సంచలనంసృష్టించింది. కంపెనీ యొక్క MY24 అప్డేట్ ద్వారా ల్యాండ్ మార్క్ విజన్ అయినటువంటిమేడిన్ ఇన్ ప్రమాణాలను SKODA అంతేకాకుండా భారత్ 2.0 అనుగుణంగాఇవి తీర్చదిద్దబడ్డాయి ఉత్పత్తి చెప్పినట్లైంది పోర్ట్ ఫోలియో సిద్ధంగా ఉందని చాటి ఈ సందర్భంగా అప్గ్రేడ్ లగురించి మాట్లాడుతూ, స్కోడా ఆటో ఇండియాబ్ రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ... "భద్రత అనేది స్కోడా డీఎన్ఏలో ఎల్లప్పుడూ అంతర్గతంగా ఉంటుండ్లోబల్ ఎన్.సి.ఏపీ పరీక్షల్లో పెద్దలు మరియు పిల్లలకు పూర్తి భద్రత కల్పించేలా 5-స్టార్ రేటింగ్ స్కోర్ చేసిన మొదటి బ్రాండ్ స్కోడా భద్రతపై మా ప్రధాన్యత హ్యూమన్ టచ్ విధానాన్ని కలిగి ఉంటుంది అన్నింటికి మించికుటుంబబ్రాండ్ గా ఉండటంపై మా దృష్టిని ఇదినొక్కి చెబుతుంది మేము ఎల్లప్పుడూ మా బేస్ వేరియంట్ లలో ఫ్రంటల్ ఎయిర్ బ్యాగ్ లనుహై అండ్ వేరియంట్ లలో ఆరుఎయిర్ బ్యాగ్స్ అందించామప్రతి ఒక్కటి సురక్షితంగా ఉంటాయి.

## బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు జరుగుతున్న 12వ పుష్కర బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం నాడు ఉదయం యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, చతుస్థానార్చన, మహాకుంభస్థాపన, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హవన పారాయణాదులు, నవకలశ స్నపన తిరుమంజనము, మధ్యాహ్నం 12 గంటలకు తీర్థ ప్రసాదగోష్ఠి అనంతరం సాయంత్రం యాగశాలలో నిత్యారాధన,చతుస్థానార్చన, మూలమంత్ర హవన పారాయణాదులు, శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవము సందర్భముగా ఎదుర్కోలు ఉత్సవము, హారతి, మంత్రపుష్పము తీర్థప్రసాదగోష్ఠిలను మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతులచేతుల మీదుగా నిర్వహించడం జరిగినదని నిర్వహించినట్లు ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్)వి.హెచ్. చౌదరి తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, గ్రామ పెద్దలు పరిసర గ్రామ భక్తులు విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# నూనెలతో పేలకు స్వస్తి

చాలా మంది తలలో పేల సమస్యతో బాధపడుతుంటారు. ముఖ్యంగా పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ఏ టిప్స్ పాటిస్తే సమస్య దూరమవుతుందో, ఎలాంటి చిట్కాలు అనుసరించాలో తెలుసుకుందాం. తల్లో పేను చూడ్డానికి, వినడానికి చిన్న సమస్యే అయినా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు స్కూల్లోకి వెళ్ళినప్పుడు, బయట ఆడుకుంటున్నప్పుడు ఒకరి నుంచి ఒకరికి ఇవి త్వరగా వెళ్తాయి. దీంతో ఎప్పుడూ వారు చేతులు తలలోకే వెళ్తాయి.

తలలో ఉండే ఈ పేలు తలోని రక్తాన్ని పీలుస్తుంటాయి. ఇవి గుడ్లు పెట్టి పెరుగుతుంటాయి. దీంతో అవి తలలో ఉన్నంతసేపు దురదగానే ఉంటుంది. ఇవి ఎలాంటి హాని చేయకపోయినప్పటికీ ఎక్కువగా ఉండడం వల్ల దురదగా ఉంటుంది. అయితే, కొన్ని ఇంటి చిట్కాలతో సమస్యని దూరం చేసుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.



**పిప్పరమింట్ ఆయిల్:** ఇందులోని గొప్ప గుణాలు పేలని దూరం చేయడంలో సాయపడుతుంది. ఇందుకోసం కొద్దిగా ఆలివ్ ఆయిల్ తీసుకుని అందులో పిప్పరమెంట్ ఆయిల్ మిక్స్ చేసి తలకి రాయండి. బాగా మసాజ్ చేయండి. వెడల్పాటి దువ్వెనతో దూయాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి.

**వెనిగర్:** వెనిగర్‌లో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొద్దిగా నూనెలో కలిపి రాయడం వల్ల ఫలితం ఉంటుంది.

**ఆలివ్ ఆయిల్:** ఆలివ్ ఆయిల్ కూడా పేలని దూరం చేయడంలో బాగా పనిచేస్తుంది. దీనిని రాయడం వల్ల తలలోని పేలు చాలా వరకూ దూరమవుతాయి.

**మయోన్నైస్:** మయోన్నైస్ పేలని చంపుతుంది. పేను వల్ల కలిగే దురదని, చికాకుని దూరం చేస్తుంది. దీనిని కుదుళ్ళకి ప్యాక్‌లా రాయాలి. తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. అయితే, ప్లెయిన్ మయోన్నైస్ తీసుకోవాలి.

**కొబ్బరినూనె:** కొబ్బరినూనెలో కొద్దిగా సొంపు ఆయిల్ కలిపి రాయాలి. ఈ ఆయిల్ చాలా ఎఫెక్టివ్‌గా పేలని దూరం చేస్తుంది.

**సొంపు ఆయిల్ :** సొంపు ఆయిల్ కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని రాయడం వల్ల తలలో ఉండే చుండ్రు, పేలు, చికాకు దూరమవుతుంది. రెగ్యులర్‌గా దీనిని అప్లై చేయడం మంచిది.

**వంటసోడా.**బేకింగ్ సోడా కూడా పేలను ఎఫెక్టివ్‌గా చంపుతుంది. బేకింగ్ సోడాలో కొద్దిగా నీరు కలిపి ప్యాక్‌లా వేయండి. అయితే, కళ్ళకి దూరంగా ఉండేలా చూసుకోండి.

**దువ్వడం.** అదే విధంగా చెక్క దువ్వెనల్ని 5 నుంచి 10 నిమిషాల పాటు వేడినీటిలో నానబెట్టి గట్టిగా దువ్వండి. దీని వల్ల పేలు చాలా వరకూ చనిపోతాయి.

అయితే, ఇప్పుడు చెప్పినవన్నీ కూడా మీకు సరిపోతాయో లేదో ప్యాచ్ టెస్ట్ చేసుకోండి. అదే విధంగా, తక్కువ పరిమాణంలో అప్లై చేయండి. దీంతో పాటు జుట్టుని రెగ్యులర్‌గా క్లీన్ చేయడం, తలస్నానం చేయడం, దువ్వడం వంటివి చేయాలి. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది.

# పసుపు ఇలా వాడారంటే తలలో చుండ్రు ఇట్టే మాయం!



భారతీయుల వంట గదుల్లో పసుపు తప్పనిసరిగా ఉంటుంది. ఇది లేకుండా వంట పూర్తి కాదంటే అతిశయోక్తి కాదు. ఆరోగ్యంలోనే కాదు అందంలో పసుపుకు డిమాండ్ ఎక్కువే. మొటిమల నుండి టాన్ వరకు, పసుపు వేలాది చర్మ సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా జుట్టు సంరక్షణలో పసుపు వినియోగించారా? జుట్టు రాలడం, చుండ్రు, జుట్టు పెరుగుదలలో పసుపు ప్రత్యేక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పసుపులో అనేక జుట్టు సంబంధిత సమస్యలకు పరిష్కరిస్తుంది.

**జుట్టుకు పసుపు ఎలా వినియోగించాలంటే..** పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది జుట్టు రాలడం, తల దురద, చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి హెయిర్ ఫోలికల్స్ ను రక్షిస్తాయి. పసుపు తలపై యాంటీ ఫంగల్ పదార్థంగా పనిచేస్తుంది. ఇది ఫంగస్‌తో పోరాడి, చుండ్రును నివారిస్తుంది. పసుపు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించడం ద్వారా బలమైన జుట్టును అందిస్తుంది.

రోజువారీ షాంపూలో 1 టీస్పూన్ పసుపు పొడిని కలుపుకోవాలి. దీనిని స్కాల్ప్ శుభ్రం చేయడానికి ఉపయోగించాలి. ఇది చుండ్రు నివారణతోపాటు జుట్టు వేగంగా పెరిగేలా చేస్తుంది. అలాగే 1/4 కప్పు కొబ్బరి నూనెలో 1 టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. షాంపూ చేయడానికి 30 నిమిషాల ముందు ఈ నూనెను తలకు, జుట్టుకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. ఇది జుట్టును మృదువుగా మార్చడంలో సహాయపడుతుంది.

**టర్మరిక్ హెయిర్ మాస్క్:** 1/2 కప్పు పుల్లని పెరుగులో 2 స్పూన్ల ఆలివ్ ఆయిల్, 2 స్పూన్ల పసుపు పొడి వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు, తలకు పట్టించి 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. ఈ హెయిర్ మాస్క్ జుట్టు రాలడం, చుండ్రు సమస్యను తగ్గిస్తుంది.

**పసుపు నీరు:** 1 కప్పు నీటిలో 1 టీస్పూన్ పసుపు కలిపి.. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ పసుపు నీళ్లను జుట్టుకు అప్లై చేయాలి. 20 నిమిషాలు అలాగే ఉంచి వేచి తర్వాత జుట్టును సాధారణ నీటితో మళ్లీ శుభ్రం చేసుకోవాలి. ఇది చుండ్రు సమస్యను నయం చేయడంలో సహాయపడుతుంది.

# శనగలు తింటే బరువు తగ్గుతారా ?



నూటికి 80 శాతం మంది సమస్య అధిక బరువు. బరువు పెరగడం ఈజీ కానీ తగ్గడం చాలా కష్టం. పెరిగిన బరువును తగ్గించుకునేందుకు చాలామంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. రకరకాల డైట్‌లు, వ్యాయామాలు చేస్తుంటారు. ఆహారపు అలవాట్లను మార్చుకుంటున్నారు. డైట్‌లో కొవ్వును పెంచేవాటిని పక్కనపెట్టి ప్రొటీన్, ఫైబర్ శాతాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటున్నారు. మరి డైట్‌లో శనగలు తినొచ్చా? శనగలు బరువును తగ్గిస్తాయా? పెంచుతాయా? అనే అనుమానాలు మీకూ ఉన్నాయా? అయితే ఈ విషయాలు తెలుసుకోండి.

**జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది:** బరువు తగ్గాలనుకునేవారు శనగలను తినవచ్చు. వీటిని నానబెట్టి, ఉడకబెట్టి, మొలకెత్తినవి తినవచ్చు. శనగలలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువుని తగ్గించేందుకు సహకరిస్తాయి. ఫైబర్ జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. శనగలు తింటే కడుపు నిండిన భావన కలిగి త్వరగా ఆకలివేయదు.

**హెల్దీ స్నాక్: (ఆరోగ్యక రమైన చిరుతిండి)** : డైట్‌లో శనగలను తినని వారి కంటే తిన్నవారే త్వరగా బరువు తగ్గినట్లు కొన్ని అధ్యయనా ల్లో తేలింది. అరకప్పు శనగలలో 6 గ్రాముల ఫైబర్, 7 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. అందుకే దీనిని హెల్దీ స్నాక్‌గా చెబుతారు.

**నిద్రలేమి సమస్య ఉండదు:** నిద్రలేమి సమస్య ఉన్న వారు రెగ్యులర్‌గా శనగలను తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చు.

**గుండె సమస్యలు తగ్గుతాయి:** శనగలలో ఉండే ఆల్ఫాలినోలెనిక్ యాసిడ్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని తగ్గిస్తాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే ఎమినో యాసిడ్స్, ట్రిప్టోఫాన్, సెరోటానిన్ వంటి విటమిన్స్ మంచి నిద్రను అందిస్తాయి.

**కాల్షియం మెండుగా:** కాల్షియం అనగానే ఠక్కున గుర్తొచ్చేవి పాలే కదా. కానీ శనగలలో కూడా పాలకు సమానమైన కాల్షియం ఉంటుంది. 100 గ్రాముల శనగలలో 164 మి.గ్రా కెలరీలు, 8.9 గ్రాముల ప్రొటీన్, 2.5 గ్రాముల ఫ్యాట్, 8.6 గ్రాముల ఫైబర్, 2.8 గ్రాముల ఐరన్ ఉంటాయి.

**పీచు పదార్థాలు:** శనగలు, కాబూలీ శనగల్లో కొవ్వులు తక్కువగా పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. శాకాహారులు ప్రతిరోజూ శనగలు తింటే నాన్ వెజిటేరియన్స్ పొందే అన్నిరకాల పోషకాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్‌లో శనగలను ఎలాంటి అనుమానాలు లేకుండా తినవచ్చని సూచిస్తున్నారు.

# వృద్ధులూ! పడిపోకుండా... మీకు కొన్ని జాగ్రత్తలు!



మహిళలు ప్రతి వయస్సులో తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలి. వృద్ధాప్యంతోపాటు స్త్రీల శరీరంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. 40 ఏళ్ల తర్వాత మహిళల్లో ఎముకల నొప్పి ఎక్కువగా ఉంటుంది. స్త్రీల ఎముకలు మరింత దృఢంగా, తక్కువ మందంగా ఉండటం వల్ల స్త్రీలకు ఎముకల వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మహిళల్లో ఆస్టియోపోరోసిస్ అనేది మెనోపాజ్ తర్వాత ఎక్కువగా కనిపించే సమస్య. వయస్సుతో, ఎముకలకు మద్దతు ఇచ్చే హార్మోన్లు తక్కువగా విడుదలవుతాయి.

మహిళల్లో వృద్ధాప్యంతో ఎముకలు బలహీన పడటాన్ని ఆస్టియోపోరోసిస్ అంటారు. ఈ స్థితిలో, ఎముక ద్రవ్యరాశి సాంద్రత తగ్గుతుంది, ఇది ఎముక పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మహిళలు పెద్దయ్యాక అడుగడుగునా జాగ్రత్తగా ఉండాలి. వారు ఎట్టి పరిస్థితుల్లోనూ పడిపోకూడదు. వారి ఎముకలకు గాయం వారిని తీవ్ర అనారోగ్యానికి గురి చేస్తుంది. వయసు పెరిగే కొద్దీ 'ఆస్టియోపెనియా' వచ్చే ప్రమాదం పెరుగుతుంది, దీని వల్ల ఎముకలు త్వరగా విరిగిపోతాయి.

మహిళలు ఏ వయసు వారైనా తమను తాము జాగ్రత్తగా చూసుకోవాలి. వాళ్ళు పడిపోకూడదు, జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా వృద్ధ మహిళలు జాగ్రత్తగా నడవాలి. ఒకసారి ఆమె పడిపోయి. ఆమె ఎముకలు గాయపడినట్లయితే, ఈ గాయం మరణానికి కూడా దారి తీస్తుంది. వృద్ధ మహిళలు పగుళ్లను నివారించడానికి, ప్రమాదవశాత్తు గాయాలను నివారించడానికి ఒక సమయంలో ఒక అడుగు వేస్తారు.

**మీరు ఎముకలు విరగకుండా కాపాడుకోవాలంటే**

వర్షపు రోజులలో బయటకు వెళ్లకుండా ప్రయత్నించండి. వర్షంలో జారిపోతానేమో నన్న భయం ఎక్కువైంది. స్నానం చేసేటప్పుడు లేదా టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు జారిపడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించండి.

బాత్‌రూమ్‌లో స్నానం చేసే సమయంలో మహిళలు ప్యాంటీలు ధరించకపోవడం చాలా ముఖ్యం.గోడ లేదా స్టాండ్ సపోర్టు తీసుకుని ప్యాంటీ వేసుకోవడానికి ప్రయత్నించడం చెడ్డ పద్ధతి. ఈ విధంగా ప్యాంటీలు ధరించడం వల్ల తుంటి ఎముక జారిపడి విరిగిపోయే ప్రమాదం ఉంది. స్నానం చేసిన తర్వాత, మీ దుస్తులు మార్చుకునే గదికి వెళ్లి, కుర్చీపై లేదా మీ మంచంపై కూర్చున్నప్పుడు మీ ప్యాంటీని ధరించండి.

టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు, బాత్రూమ్ యొక్క ఫ్లోర్ పొడిగా ఉందని, జారిపోయే ప్రమాదం లేదని గుర్తించుకోండి. ముఖ్యంగా మహిళలు కమోడ్‌ను మాత్రమే ఉపయోగించాలి. కమోడ్ సీటు నుండి నేరుగా లేచేటప్పుడు, దానిని పట్టుకోవడానికి హ్యాండ్ రెస్ట్ కూడా పెట్టండి, దాని ద్వారా మహిళలు లేవండి. స్నానం చేసేటప్పుడు, స్నానం చేసేవారు బల్ల మీద కూర్చొని స్నానం చేస్తారని గుర్తుంచుకోండి, తద్వారా వారికి ఎలాంటి గాయాలు వచ్చే ప్రమాదం లేదు.

పడుకునే ముందు గది నేలను శుభ్రంగా, పొడిగా ఉంచండి. నేల తడిగా ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండండి. అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు, 3-4 నిమిషాలు మంచం మీద కూర్చోండి, ముందుగా లైట్ వేసి, ఆపై మంచం నుండి లేవాలని గుర్తుంచుకోండి.

టాయిలెట్‌కు వెళ్లేటప్పుడు, దాని తలుపును మూసివేయకూడదని గుర్తుంచుకోండి, ముఖ్యంగా రాత్రి సమయంలో, తలుపు తెరిచిన తర్వాత మాత్రమే టాయిలెట్‌కు వెళ్లండి. వీలైతే, టాయిలెట్‌లో అలారం బెల్‌ను అమర్చండి, తద్వారా ఏదైనా అత్యవసర పరిస్థితిలో, అలారం బటన్‌ను నొక్కడం ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వవచ్చు.

సీనియర్ సిటిజన్లు కుర్చీ లేదా మంచం మీద కూర్చోవాలి, ఆ తర్వాత మాత్రమే బట్టలు మార్చుకోవాలి. ఎముకలు దృఢంగా ఉండేలా వ్యాయామం చేయండి. కనీసం నడవండి.

స్త్రీలు తమ బరువును అదుపులో ఉంచుకుంటారు. మీ ఎత్తు, వయస్సు ప్రకారం బరువు ఉండాలో తెలుసుకుని, దానిని అనుసరించండి. అధిక బరువు ఎముకలపై ఒత్తిడి తెచ్చి ఎముకలను బలహీనం చేస్తుంది. అతిగా తినడం మానుకోండి. మీరు ఆకలితో ఉన్న దానికంటే తక్కువ తినకండి.

ఎముకలు దృఢంగా ఉండాలంటే ఇలాంటి ఆహారం తప్పనిసరి.

వృద్ధులు ముఖ్యంగా ఈ విధంగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు:


గణాంకాల ప్రకారం, వృద్ధులు ఒకసారి పడిపోయి, ఎముకలపై గాయపడినట్లయితే, ఆ గాయం వారి మరణానికి దారి తీస్తుంది.

పతనం తప్పనిసరిగా పగుళ్లకు దారితీయదు, కానీ పతనం యొక్క కంపనం, శక్తి వృద్ధుల మొత్తం శరీరానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.

వృద్ధులు బాత్రూంలో జాగ్రత్తగా నడవాలి. మెట్లు ఎక్కేటప్పుడు, రైలింగ్‌పై శ్రద్ధ వహించండి. పడిపోకండి. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి.

ఒక స్త్రీ ఒక్కసారి పడిపోతే, ఆమె రాబోయే పదేళ్లు ముగియవచ్చని మీకు తెలుసా? పడిపోవడం వల్ల వారి ఎముకలు, కండరాలన్నీ నాశనం అవుతాయి.

# కొవ్వు కరిగించుకోడానికి బంగాళదుంప తొక్క



మనం వంటకు ఉపయోగించే కూరగాయల్లో కొన్నింటిని వాటిపై ఉన్న తొక్కను తీసేసి వాడుతుంటాం. వాటిలో బంగాళదుంప ఒకటి. బంగాళ దుంపలతో తయారు చేసే ఏ వంటకమైనా చాలా టేస్టీగా ఉంటుంది. అలూ ఫ్రై, ఆలూ మసాలా కర్రీ, ఆలూ-టమాటా కర్రీ ఇలా రకరకాలుగా వండుకుంటాం. బంగాళ దుంపను ఇష్టపడని వారు చాలా తక్కువగా ఉంటారు. దాదాపు అందరూ ఎంతో ఇష్టంగా తినే బంగాళదుంపలే కాదు వాటి తొక్కల్లోనూ ఔషధ గుణాలున్నాయి.

బంగాళదుంప తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ బారిన పడకుండా సహాయపడుతాయి. వీటిలో ఉండే పొటాషియం రక్త పోటును అదుపులో ఉంచుతుంది. బంగాళదుంప తొక్కలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. మరి బంగాళాదుంపలను తొక్కతో సహా తినలేం కదా. తొక్కలో ఉండే పోషకాలు కూడా పొందాలంటే వాటినెలా పొందాలో తెలుసుకుందాం.

బంగాళ దుంపలను తొక్కతో సహా బాగా కడగాలి. బంగాళాదుంపల నుంచి తొక్కను వేరుచేసి ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను ఒక గ్లాస్ నీటిలో వేసి 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. ఈ నీటిని వడకట్టి గోరువెచ్చగా అయిన తర్వాత తాగాలి. ఇందులో రుచికోసం 1 టీ స్పూన్ తేనెను కూడా కలుపుకోవచ్చు. ఇలా బంగాళదుంప తొక్కలతో చేసిన నీటిని తాగడం వల్ల అధిక బరువు కూడా తగ్గొచ్చు.

వీటిలో ఉండే ఫైబర్ శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో ఉపయోగపడుతుంది. యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా సహాయపడుతాయి. తొక్కలను పేస్ట్ చేసి గాయాలపై లేపనంగా రాస్తే అవి త్వరగా మానిపోతా యి. బంగాళాదుంప తొక్కల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఈ నీటిని తాగితే రక్తహీనత సమస్య కూడా తగ్గుతుంది.

బంగాళదుంప తొక్కల పేస్ట్‌ను ఒక గిన్నెలోకి తీసుకుని ఈ పేస్ట్ లో ముల్తానీ మట్టి లేదా, గంధం కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటే మృత కణాలు తొలగిపోతాయి. మొటిమలు, మచ్చలు, ముడతలు తగ్గి ముఖం నిగారింపు పెరుగుతుంది.

# మునగ ఆకుతో ఒక నెలలోనే ఒత్తైన జుట్టు మీ సొంతం

ప్రస్తుతం ఇప్పుడున్న బిజీ బిజీ రోజుల కారణంగా ఏదైనా వెంటనే అయిపోవాలి. కారణం సమయం లేకపోవడం. గంటల్లోనే, రోజుల్లోనే రిజల్ట్ కోసం ఎదురు చూస్తూంటారు. అయితే అలా తొందరగా అయ్యే వాటిల్లో పాజిటివ్ కంటే నెగిటివ్ ఎఫెక్టే ఎక్కువగా ఉంటుంది. ఈ బిజీ లైఫ్ కారణంగా ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా శరీరానికి రెస్ట్ ఇవ్వకుండా పనుల్లో నిమగ్నమై పోతున్నారు. అనంతరం జబ్బుల బారిన పడుతున్నారు. అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. దీంతో ఆస్పత్రుల వెంట తిరిగి తిరిగి మందు బిళ్లలను మింగుతున్నారు. కాస్త సమయాన్ని వెచ్చిస్తే ఇంట్లో ఉండే కొన్ని రకాల పద్ధతులతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఏమీ ఉండవు.

ఇప్పుడు చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా జుట్టు అతిగా రాలుతూ ఉంటుంది. జుట్టు రాలడానికి అడ్డుకట్ట వేస్తే మిగిలిన సమస్యలు కూడా సర్దుకుంటాయి. ఆడవారికి ముఖ్యంగా జుట్టుతోనే మరింత అందం తోడవుతుంది. జుట్టుకు మేలు చేసే వాటిల్లో మునకాకు ఒకటి. మునగాకు నుంచి తయారు చేసిన ఆయిల్ జుట్టుకు చాలా మేలు చేస్తుందని పలు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. మరి మునగాకును ఎలా వాడితే ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.



**మునగ ఆకుతో హెయిర్ ప్యాక్:** ఈ హెయిర్ ప్యాక్ వేసుకోవడానికి రెండు చెంచాల మునగ ఆకు పొడర్‌కి, రెండు టేబుల్ స్పూన్ల బాదం నూనె, 1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్‌ను కలపండి. దీన్ని జుట్టుకు బాగా పట్టించాలి. గంటసేపు తర్వాత షాంపూతో తలస్నానం చేయడం. ఇలా వారానికి ఒక్కసారైనా ఈ ప్యాక్ వేసుకుంటే జుట్టు రాలడం తగ్గిపోవడమే కాకుండా ఒత్తుగా నిగనిగలాడుతూ ఉంటుంది.

**మునగ ఆకు ఆయిల్:** బాదం నూనె లేదా కొబ్బరి నూనెను తీసుకోండి. దానితో 2 - 3 చుక్కల మునగ విత్తన నూనెను కలపండి. రెండింటిని బాగా కలిపి తలకు రాసుకోవాలి. ఆ తర్వాత ఓ ఐదు నుంచి 10 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. ఇలా ఓ అరగంట సేపు ఉంచి షాంపూతో కడిగేసుకోవడమే.

మునగ ఆకులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. ఈ ఆకుల్లో ఉంటే విటమిన్ సి మీ తలకు చాలా మేలు చేస్తుంది. ఈ విటమిన్ కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. అలాగే జుట్టు మూలాలను బలపరుస్తుంది. ఇది ఒమేగా-త్రీ ఫ్యాటీ యాసిడ్‌లను కలిగి ఉంటుంది. అలాగే జుట్టుకు సహజంగా తేమను అందిస్తుంది. మునగ ఆకుల్లో అమైనో అమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ జుట్టు కణాలను బలపరుస్తుంది. కాబట్టి జుట్టు రాలడం కూడా తగ్గుతుంది.

## విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయం : గొలగాని శ్రీనివాస్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** మంగళవారం విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు, 58, 60 వ బూతు, అన్నా నగర్, తోటగరువు ఏరియాలో మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి గడపకు వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ మరొకసారి జగనన్న ప్రభుత్వం రావాలి అని చెప్పి తూర్పు నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎంవీవీ సత్యనారాయణకి మరియు విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బొత్స ఝాన్సీకి మీ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

## ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీ గా మారడానికి సహకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీగా మారాలంటే మళ్ళీ దక్షిణంలో మళ్ళీ ఎమ్మెల్యే గా వాసుపల్లి గణేష్ కుమార్ ను గెలిపించుకోవాలని సతీమణి ఉషా రాణి అభ్యర్థించారు. టౌన్ కొత్త రోడ్, పాతపోస్ట్ ఆఫీస్ రోడ్లో ఉన్న గోల్డ్ షాప్ దుకాణాల వర్తకులను ఆమె కలిసి ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి వైసిపి నీ బలపర్చాలని కోరారు. జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 60అడుగుల రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే వాసుపల్లి తో పాటు విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. వైసిపి సీనియర్ నాయకులు దొడ్డి బాపు ఆనంద్, వంకాయల రామ్ కుమార్, తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో టిడిపికి షాక్



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** టిడిపి పార్టీకి మండలం దేవరాపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు, టిడిపి పార్టీ తమ్ముళ్లు ఆ పార్టీకి, కూటమికి మరో షాక్ ఇచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాయకత్వం పట్ల విశ్వాసంతో నిరంతరం స్థానికంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే ఆయన సారథ్యంలో దేవరాపల్లి మండల వ్యాప్తంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని, సంక్షేమాభివృద్ధి చేసిన ఆంధ్రప్రదేశ్ నిర్మాత సిఎం జగన్ నాయకత్వంలో మాడుగులలో సమిష్టిగా మరింత అభివృది చేసుకుంటామని నూతనంగా చేరిన వారు తెలిపారు.. ఈ సందర్భంగా గుల్లిపల్లి వెంకట సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో చిటికిరెడ్డి రమణమ్మ, చిటికిరెడ్డి అప్పారావు, చిటికిరెడ్డి ఈశ్వర రావు, శ్రీను, నాయుడు, కొలపోరి నరసింహ మూర్తి, ఈరిబిల్లి అప్పాలనాయుడు,

తదితరులు తారువ గ్రామంలో జిల్లా పార్లమెంట్ అభ్యర్థి ముత్యాలనాయుడు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా వేసి సదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ పరంగా అన్నీ వేళలా అండగా ఉంటానని ముత్యాలనాయుడు హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలలో సమిష్టిగా కృషి చేయాలని సూచన చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు మావోయిస్టుల హతం!



ఛత్తీస్‌గఢ్‌లో మరో సారి తుపాకుల మోత మోగింది. మంగళ వారం జరిగిన ఎన్ కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హత మయ్యారు. నారాయణ్ పూర్ జిల్లా అబుజ్ మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో నలుగురు నక్సల్స్ మృతిచెందారు. ఘటనాస్థలి నుంచి పోలీసులు భారీ మొత్తంలో తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కాల్పులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రపంచ కార్మిక దినోత్సవం

### మేడేను జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కెఎస్‌వి కుమార్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. 138 సంవత్సరాల క్రితం కార్మికులు 8 గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున పోరాడారు .తమ ప్రాణాలు త్యాగం చేసి 8 గంటల పని దినాన్ని మరియు అనేక కార్మిక హక్కులని సాధించుకున్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకు తీసుకువచ్చింది అన్నారు. వీటి వలన కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, బేరసారాలు ఆడే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల న్నింటిని కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబడుతుందని అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఇతర ప్రభుత్వ రంగ సంస్థలయిన ఎల్ఐసి, బ్యాంకులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, గనులు అంతరిక్షం చివరకు దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఇదే గనక అమలు జరిగితే కార్మికులకు, ప్రజలకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలోని గత తెలుగుదేశం, ప్రస్తుత వైసిపి పార్టీలు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించటం లేదన్నారు. రాష్ట్రంలోని కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం, వివోఎ తదితర ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఎంత్కెనా ఉందన్నారు. పాలకవర్గాలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కొరకు, కార్మిక హక్కుల రక్షణ కొరకు.

మే డే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ,ఈ ఎన్నికలలో కార్మిక వ్యతిరేకి అయిన బిజెపిని దానికి మద్దతు ఇస్తున్నటువంటి తెలుగుదేశం, జనసేన వైసిపి పార్టీలను ఓడిరచాలని కోరారు. మే డే రోజు ఉదయం 6 గంటల నుంచి అన్ని పరిశ్రమల వద్ద పని ప్రదేశాలలోనూ, నివాస ప్రాంతాలలోనూ, ఆటో స్టాండ్ లోను మేడే పతాకావిష్కరణ జరిపి ఎక్కడికక్కడ సభలు జరుగుతాయన్నారు సాయంత్రం ఐదు గంటలకు గాజువాక శ్రీ కన్య సినిమా హాల్ జంక్షన్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం యావన్మంది పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# సేవకు మరో అవకాశం ఇవ్వండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణంలో సేవ చేసే భాగ్యాన్ని మరొక సారి కల్పించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, సాలిపేట నుండి దక్షిణ వైసిపి పరిశీలకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ్ తో కలిసి రెండవ రోజు ప్రచారాన్ని ప్రారంభించారు. జనసంద్రోహ నీరాజనాలు, మహిళల హారతులిస్తూ వాసు పల్లికే మా ఓటు అంటూ తమకు ఎంతో సేవలందించారని కొనియాడారు. ఏవీఎన్ కళాశాల డౌన్ లో వాసుపల్లి టైలరింగ్ చేసి వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసామని, జగనన్న సంక్షేమ పథకాలు 90శాతం ఇంటికి చేరాయన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి పనులు నేడు తమకు బ్రహ్మరథం పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న పథకాలే తమకే వెపన్ లా ప్రజాధారణ పొందుతున్నామన్నారు. పగటి వేసగాళ్లలా వస్తున్న ప్రతిపక్షాల కూటమి కుట్రను తిప్పికొట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బూటకపు హామీల నమ్మొద్దని పిలుపునిచ్చారు. దక్షిణంలో ద్రోణరాజు శ్రీ వాత్సవ్, గంపల గిరిధర్, మూగి శ్రీనివాసరావుతో పాటు తమ వైసిపి శ్రేణులు విస్తృతంగా వైసిపి ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతరాజు (పులి), రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజవల్లి, షేక్ రఫీ షబ్బీర్ సయ్యద్, గౌస్, అలీమ్, నజీర్ ఎండి మంజరు,కడితీ రమణమ్మ, కాకి పద్మ, రమణి, భాను, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట బందోబస్తు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా అధికారులను ఆదేశించారు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం మాట్లాడుతూ చిన్న పొరపాటుకు ఏమాత్రం అజాగ్రత్తకు అవకాశం ఇవ్వకుండా ఉండాలన్నారు. ఈవీఎంల భద్రత రవాణా మొదలైనవన్నీ తప్పకుండా వీడియో తీయాలన్నారు. చేపట్టిన పనుల పరిశీలనతో పాటు తనిఖీలు కూడా చేసుకోవాలన్నారు బూత్ స్థాయి నుండి పోలింగ్ నిర్వహణ ఓట్ల లెక్కింపు వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల ముగిసే వరకు



లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు పోలింగ్కు ముందు రోజు పోలింగ్ తర్వాత రోజు మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు ఈవీఎంల తరలింపు నుండి తిరిగి స్ట్రాంగ్ రూముకు వచ్చేవరకు పూర్తి వీడియో తీయాలన్నారు. పాత నేరస్తులను ముందుగానే అరెస్టు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా లోతైన నిఘా ఉండాలన్నారు సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా), ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చే వార్తలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి మాట్లాడుతూ జిల్లా నైసర్గిక స్వరూపం రూట్ మ్యాప్ మండలాలు నియోజకవర్గాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గూర్చి జిల్లాలోని ఓటర్ల వివరాలను తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన బందోబస్తు వివరాలను, సీజ్ చేసిన సారా గంజాయి మత్తు పదార్థాలు, అక్రమ సొమ్ము వివరాలను తెలిపారు. అనంతరం రాష్ట్ర పరిశీలకు సంబంధించిన వివిధ విభాగాలను పరిశీలించారు.

ఈ సమావేశంలోఅడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ., విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు దల్జిత్ సింగ్ మాంగట్, డాక్టర్ రాకేష్ కుమార్ కె, మోహన్ ఎం దహికర్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, డి ఆర్ ఓ బి దయానిధి, వివిధ ఎన్నికల కమిటీల నోడల్ అధికారులు జి వి లక్ష్మి, సత్యనారాయణ, కె వి ఎల్ ఎన్ కుమార్ నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ జి.ఆర్.ఆర్. మోహన్, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ, దిశా డిఎస్పీ శ్రీ ఎం.ఉపేంద్ర బాబు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి మరియు జిల్లా సిఐ లు, ఎస్.హెచ్.ఓలు పాల్గొన్నారు.

# మాస్టారి బహుమతి

ఉదయం కాలకృత్యాలు అయ్యాక, పేపరు చదువుకుంటున్న నేను... ఎవరో కాలింగ్‌బెల్ కొడితే వెళ్ళి తలుపు తీశాను. ఎదురుగా ఓ యువకుడు చేతిలో శుభలేఖలతో "మాస్టారూ, బాగున్నారా?" అని పలకరించాడు.

వృద్ధాప్యం వల్ల వచ్చిన మతిమరుపు వల్ల 'ఎవరా' అని ఆలోచిస్తూ యథాలాపంగా "ఆ, బాగానే ఉన్నాను. లోపలికి రా బాబూ" అన్నాను.

లోపలికి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. నేను అతడికి ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చుని 'అతడెవరా' అని ఆలోచిస్తున్నాను. మర్యాద కోసం "మంచినీళ్ళు కావాలా?" అని అడిగాను. వద్దన్నాడు.

గొంతు సవరించుకుని అతడే అడిగాడు- "నన్ను గుర్తుపట్టారా మాస్టారూ?" అని.

నేను తటపటాయిస్తుంటే చిరునవ్వుతో అన్నాడు "నేను సత్యమూర్తిని. మీ స్కూల్లో చదివాను. మా నాన్నగారు ఆ రోజుల్లో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా చేసేవారు" అని.

అప్పుడు గుర్తుకు వచ్చింది. సత్యమూర్తి చాలా మంచి స్టూడెంట్. బాగా తెలివైనవాడు. ఎప్పుడూ క్లాస్ ఫస్ట్ వచ్చేవాడు. అతడు స్కూల్లో చేరినరోజే వాళ్ళ నాన్నగారు నన్ను కలిసి 'మాస్టారూ, మావాడు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని నా కోరిక. ఏ తప్పుచేసినా అల్లరిచేసినా జిల్లా పరిషత్ ఛైర్మన్ కొడుకని చూడకుండా దండించండి. నేనేమీ అనుకోను. వాడు బాగా చదువుకుంటే అదే పదివేలు' అని చెప్పారు. వృత్తిరీత్యా ఎంతోమంది రాజకీయ నాయకులని చూసిన నాకు, ఆయన మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆ రోజుల్లో నేను హెడ్‌మాస్టర్‌గా పనిచేసేవాణ్ణి. పిల్లలకి గణితం, సైన్సు బోధించేవాణ్ణి.

అయితే సత్యమూర్తి దండించే పరిస్థితులు వచ్చేలా ప్రవర్తించలేదు. చాలా బాగా చదివేవాడు. ఏ సందేహం వచ్చినా అడిగి నివృత్తి చేసుకునేవాడు. అతడికి చదువులో, ముఖ్యంగా గణితం మీద ఉన్న అభిరుచి చూసి అతడికి మరింత శ్రద్ధతో కిటుకులు బోధించేవాణ్ణి.

కుశలప్రశ్నలయ్యాక, అతడు వచ్చిన పని చెప్పాడు. "మాస్టారూ, వచ్చే పదిహేనో తారీఖున నా పెళ్ళి, మా స్వగ్రామంలో. మర్నాడు సాయంత్రం ఈ ఊళ్ళోనే రిసెప్షన్. మీరూ అమ్మగారూ పెళ్ళికి తప్పకవచ్చి మమ్మల్నిద్దరినీ ఆశీర్వదించాలని నా ప్రార్థన. మీరు ఎప్పుడు బయల్దేరతారో చెబితే, నేను మిమ్మల్ని మా ఊరు తీసుకెళ్ళి మళ్ళీ వెనక్కి తీసుకురావడానికి కారు ఏర్పాటు చేస్తాను" అంటూ, నా చేతిలో శుభలేఖ పెట్టి, నాకూ మా ఆవిడకీ పాదాభివందనం చేశాడు.

శుభలేఖ చూశాను. అర్ధరాత్రి ముహూర్తం. నేను అతడికి మృదువుగా చెప్పాను- ఆరోగ్యరీత్యా ప్రయాణించలేమనీ వీలైతే రిసెప్షన్‌కి వస్తాననీ చెప్పాను. పెళ్ళికి రాలేమని అనేసరికి అతడి ముఖం కొద్దిగా చిన్నబోయింది. అయితే రిసెప్షన్‌కి ఇద్దరూ తప్పక రావాలని మాట తీసుకుని మరీ బయల్దేరాడు. కారు పంపవద్దనీ మేమే వస్తామనీ చెప్పాను.

పెళ్ళి రెండ్రోజులుందనగా మా ఆవిడ జయ, రిసెప్షన్ గురించి గుర్తుచేసి, బహుమతి ఏమిద్దామని అడిగింది. సత్యమూర్తి చాలా ధనవంతుడు. అతడి స్థాయికి తగిన బహుమతి ఇచ్చే తాహతు నాకు లేదు. చాలాసేపు ఆలోచించిన తరవాత నా ఉద్దేశ్యం జయకి చెప్పాను, తనూ అంగీకరించింది.

రిసెప్షన్‌కి నేనూ జయా వెళ్ళాం. సత్యమూర్తి స్నేహితులైన నా పూర్వవిద్యార్థులు కొంతమంది కలిశారు. సత్యమూర్తి తండ్రి వచ్చి పలకరించారు. రిసెప్షన్ మొదలయ్యాక నేనూ జయా వేదిక మీదకి వెళ్ళి వధూవరులని ఆశీర్వదించాం. సత్యమూర్తి చేతిలో నేను తీసుకెళ్ళిన కవరు పెట్టాను.

ఆ కవరులో పెట్టిన ఉత్తరంలో ఇలా రాశాను.

చిరంజీవి సత్యమూర్తికి ఆశీస్సులు.

ఈ సమయంలో ఉత్తరం ఏమిటీ అని ఆశ్చర్యపోతున్నావా? తమ ఉన్నతికి పాటుబడిన ఉపాధ్యాయులని ఏమాత్రం పట్టించుకోని ప్రస్తుత కాలంలో నువ్వు గుర్తుపెట్టుకుని వెతుక్కుంటూ వచ్చి ఎంతో అభిమానంగా మమ్మల్ని నీ పెళ్ళికి ఆహ్వానించినందుకు చాలా సంతోషమైంది.

వృద్ధాప్యం వల్ల ఈమధ్య మా బంధువులలోనైనా ఎవరైనా పెళ్ళికి ఆహ్వానించినా అంతగా వెళ్ళడం లేదు. నీ విషయంలో ఈ పద్ధతికి విరామం ఇద్దామని నిర్ణయించుకున్నాను. కారణాలు అనేకం. నువ్వు నా అభిమాన విద్యార్థివి కావడం, మీ తండ్రిగారి మీద నాకున్న గౌరవం... వగైరా.

వచ్చిన చిక్కల్లా 'నీకు ఏ బహుమతి ఇవ్వాలా' అన్నదే. మనమిచ్చే బహుమతి అవతలివారికి ఉపయోగపడేలా ఉండాలన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. నా ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో నీకు ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా తర్జనభర్జనపడ్డాను. ఎంత ఆలోచించినా సరైన వస్తువేదీ నా బుద్ధికి తట్టలేదు. ఏ వస్తువు అనుకున్నా అది నీ తాహతుకి చాలా తక్కువవుతుందనిపించింది లేదా నీ దగ్గర ఇప్పటికే ఉండి ఉంటుందని పించింది. డబ్బే ఇద్దామనుకుంటే, నేనివ్వగలిగిన మొత్తం నీకు చాలా తక్కువవుతుందనిపించింది. అటువంటి సమయంలో నాకు ఈ ఆలోచన వచ్చింది. ఈ ఉత్తరంతో జతచేసిన కాగితమే నేను నీకు ఇస్తున్న బహుమతి.

నువ్వూ నీ సహధర్మచారిణీ ఎంతో ఆనందంగా మీ భావిజీవితాన్ని గడిపేలా ఉండాలని ప్రార్థిస్తున్నాం....

దీవెనలతో,

శంకరం మాస్టారు

డిన్నర్ చేశాక వద్దంటున్నా మా ఇద్దరికీ బట్టలు పెట్టారు అతడి తల్లిదండ్రులు. తీసుకోకపోతే సత్యమూర్తి బాధపడతాడంటూ బలవంతం చేశారు. చాలా మొహమాట మేసింది మాకు. అలాగే వద్దంటున్నా మమ్మల్ని కారులో మా ఇంటి దగ్గర దిగబెట్టారు.

నెల రోజుల తర్వాత నా పేరున ఓ ఉత్తరమొచ్చింది. తెరిచి చూస్తే అది సత్యమూర్తి రాసినది.

దైవసమానులైన మాస్టారుకి, నమస్కారములు.

నా పెళ్ళికి వచ్చి మమ్మల్ని ఇద్దరినీ ఆశీర్వదించినందుకు సంతోషం. ఆరోజు నా పెళ్ళి రిసెప్షన్‌లో మీరు ఇచ్చిన బహుమతి చూశాక, దానికి జతచేసిన ఉత్తరం చదివాక చాలాసేపు అలా ఉండిపోయాను. మేధావులు ఎందుకు ప్రత్యేకంగా ఉంటారో అర్థమయింది.

మీరు రూ.1,116 నా పేరున ఓ అనాథ శరణాలయానికి విరాళంగా ఇచ్చి, ఆ రసీదు జత చేశారు. నా పెళ్ళికి వచ్చిన అన్ని బహుమతులలో దీన్ని అత్యంత విలువైనదిగా భావిస్తాను.

స్కూల్లో చదువుకుంటున్నప్పుడు మీరు నాకు ఓ రోల్‌మోడల్. చిన్నప్పటి నుండీ నేను ఇతరులని ఆసక్తిగా గమనిస్తూ ఉండేవాణ్ణి. అలాగే స్కూల్లో చదువుతున్నప్పుడు మిమ్మల్ని గమనిస్తూ ఉండేవాణ్ణి. అందువల్ల నేనుచాలా మంచి విషయాలే నేర్చుకున్నాను.

నేను ప్రస్తుతం ఇంత మంచి స్థాయిలో ఉండటానికి అవి ఎంతో ఉపయోగపడ్డాయి. కానీ, మీ బహుమతి నన్ను ఆలోచించేలా చేసింది. మీరన్నట్లు మామూలుగా అయితే రూ.1,116 నాకు చాలా చిన్న మొత్తమే. కానీ మీరు ఆ మొత్తాన్ని ఓ అనాథశరణాలయానికి విరాళంగా ఇచ్చారు- అదీ నా పేరున.

మీరు చేసిన ఈ గొప్పపని నాలో ఎన్నో ఆలోచనల్ని రేకెత్తించింది. అనేకసార్లు నేను చేసే అనవసర ఖర్చుల్ని గుర్తుచేసింది. మీరు ఇచ్చిన బహుమతిని నేను అప్పుడే అనుకరించేశాను. నా పెళ్ళయిన మూడు రోజులకి మా కజిన్ పెళ్ళి అయ్యింది. వాడికి లెక్కపెట్టలేనంత డబ్బు ఉంది. అందుకని మేమిద్దామనుకున్న రూ.50,000లని ఓ అనాథ శరణాలయానికి వాడి పేరుమీద విరాళంగా ఇచ్చాం. వాడెంత సంతోషించాడో మాటల్లో చెప్పలేను. మీరు మాకు ఓ కొత్త మార్గాన్ని చూపారు. మేమెందరమో ఈ కొత్త దారిలో ప్రయాణించే అవకాశం కల్పించారు.

ఇలా మీరు మీ చర్యలతో మాకు ఎప్పుడూ బోధిస్తూనే ఉన్నారు- ఉద్యోగంలో ఉన్నప్పుడూ రిటైర్ అయ్యాకా కూడా. అదే మీ గొప్పతనం.

# రెడీ టూ డ్రింక్ 'గ్లూకాన్ డి యాక్టివర్స్'

## అందుబాటులోకి తెచ్చిన జైడస్ వెల్‌నెస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సైన్స్ ఆధారిత ఎఫ్ఎంసీజీ కంపెనీ జైడస్ వెల్‌నెస్, గ్లూకాన్ పైలట్ లాంచ్‌తో ఎలక్ట్రోలైట్ ఎనర్జీ రెడీ-టు-డ్రింక్ (ఆర్‌టిడి) పానీయాల విభాగంలో తన ఐకానిక్ బ్రాండ్ గ్లూకాన్-డి అక్టివేటర్లను విస్తరించ నున్నట్లు ప్రకటించింది. వినియోగ దారుల తీవ్రమైన వేగవంతమైన జీవనశైలి ప్రయాణాల వల్ల రెడీ టూ డ్రింక్? (ఆర్టీడీ) పానీలయాలకు డిమాండ్ పెరుగుతోంది. భారతదేశ ఎఫ్ఎంసీజీ సెక్టార్‌లో, ఆర్టీడీ ఎలక్ట్రోలైట్ పానీయాల పరిశ్రమ వేగంగా ఎదుగుతోంది. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ. 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో ఇదీ ఒకటి. దక్షిణ భారతదేశం నుంచి అమ్మకాలు భారీగా ఉన్నాయి. దేశవ్యాప్త అమ్మకాలలో దాదాపు 50 శాతం దక్షిణాది నుంచే ఉంది.

ఎనర్జీ రంగంలో బ్రాండ్ గణనీయ మైన మార్కెట్ ఈక్విటీ ద్వారా, కంపెనీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో గ్లూకాన్-డి




యాక్టివర్ల ఆవిష్కరణను మొదలుపెట్టింది. మూడు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు - సోడియం, పొటాషియం క్లోరైడ్ - విటమిన్లు సీ, బీ3, బీ5, బీ6తో సమృద్ధిగా ఉన్న గ్లూకాన్-డి యాక్టివర్లు ఎలక్ట్రో స్మార్ట్ ఫార్ములాతో తయారయ్యాయి. ఇవి శరీరాన్ని పటిష్టంగా చేయడానికి, తిరిగి శక్తినివ్వడానికి, ఉల్లాసంగా మార్చడానికి సాయపడతాయి. జైడస్ వెల్‌నెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తరుణ్ అరోరా ఈ ప్రొడక్ట్ లాంచ్ గురించి మాట్లాడుతూ, "రాబోయే 3-5 సంవత్సరాల్లో మా అమ్మకాలను రెట్టింపు చేయాలని మేము ప్లాన్ చేస్తున్నందున, వినియోగదారులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ప్రపంచవ్యాప్తంగా మా వెల్‌నెస్ ఆఫర్‌లను వేగంగా విస్తరిస్తున్నాము. గ్లూకాన్-డి యాక్టివర్‌ల పైలట్ ప్రారంభం గ్లూకాన్-డికి స్పష్టమైన మార్గం. ఇది దశాబ్దాలుగా 'ఎనర్జీ ఆఫ్ ఇండియా'కి పర్యాయపదంగా మారింది. ఇది కేటగిరీ లీడర్‌గానూ ఎదిగింది. దీనివల్ల వినియోగదారులు తక్షణ శక్తి అవసరాన్ని మెరుగ్గా అర్థం చేసుకుంటారు. ఆర్&డీలో మా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ప్రయా ణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అందు బాటులో ఉండే పానీయాన్ని అందిం చడానికి ప్రత్యేకంగా మాకు స్థానం కల్పిస్తుంది." అని ఆయన చెప్పారు.

బ్రాండ్ అవగాహనను పెంచడానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలో బ్రాండ్ కొత్త టీవీ కమర్షియల్ (టీవీసీ) ప్రచారాన్ని కూడా మొదలుపెట్టామని అన్నారు.

# కొణతాలకు మంగళ హారతులు పడుతున్న మహిళలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక కరణాలవీధి, గొల్లవీధి, బొగ్గారపు, చినరాజు పేట, నెయ్యిలవీధి ప్రాంతాలలో మంగళవారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గడపగడపకు ప్రచారం ముమ్మురంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ గడపగడపకు హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఇంట మహిళలు కొణతాలకు హారతులు ఇస్తూ జై జనసేన జై జై జనసేన అంటూ రామకృష్ణ కి ఉత్సాహాన్ని నింపుతూ రామకృష్ణ తో అడుగులు వేశారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా అలాగే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఇలా ఎన్నో పథకాలను రూపొందించిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఏర్పడాలని కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఈ విధంగా కూటమి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి చెందుతామని కనుక మీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాస్ గుర్తుపై అలాగే మన ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకు బోడి వెంకట రావు, కొట్నీ రామకృష్ణ ,బిజెపి నాయకులు కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

## 29 వార్డ్ వైసీపీ నుంచి జనసేనలో చేరిన పలువురు కీలక నేతలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ నుండి జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ మరియు జనసేన సీనియర్ నాయకులు బొగ్గు శ్యామ్ గారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ నుండి దక్షిణ కూటమి అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో వైఎస్ఆర్ సీపీ లో కీలకంగా ఉన్నటువంటి కర్రి చిన్ని గారు మరియు యువత అందరూ కూడా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ కండువా వేసుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు... అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ లోకి రావడం చాలా సంతోషంగా వుంది అని జరగబోయే ఎన్నికల్లో వంశీ కృష్ణ శ్రీనివాస్ గెలుపు తథ్యం అని అత్యధిక మెజార్టీ కోసం తామంతా సైనికులు వలె కృషి చేస్తామని చెప్పారు యువత అంతా కూడా జనసేనా నినాదాలతో హొరెత్తించారు.

మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న సమయం లో అధికార పార్టీ వైఎస్ఆర్ సిపి నుండి మరింత మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని.., అధికార మదంతో కొట్టుమిట్టాడుతున్న వాళ్ళందరికీ కచ్చితంగా కాలమే సమాధానం చెప్తుంది అని హితవు పలికారు. వంశీ కృష్ణ గెలుపే ధ్యేయంగా దక్షిణం లో అందరూ కలిసి సమిష్టి బాధ్యతతో మరింత కృషి చేయాలి అని అన్నారు.

చిత్రంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, దువ్వి గోవింద్ గారులి మరియు వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులు p.శివకుమార్, దుర్గ, రాంబాబు, యశ్వంత్, సతీష్, సన్నీ, రాం చరణ్, శ్రీను, త్రినాథ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేకే రాజుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఉత్తరం శిష్టకరణాలు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ శిష్టకరణ ప్రతినిధులు పేర్కొన్నారు. వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ గర్భాం హరి పట్నాయక్, మాట్లాడుతూ తమ శిష్టకరణ కులాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి తండ్రి గారైన ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి బిసిడి జాబితాలో చేర్చారని, ఆ విశ్వాసంతోనే వైసిపికి తామంతా మద్దతు తెలుపుతున్నా మన్నారు. తమ కులానికి బిసి కార్పొరేషన్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే తమ కులాన్ని కేంద్ర ఓబీసి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు కూడా చేసిందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని తాము ఉత్తర నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేకే రాజు గారికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నా మన్నారు. విశాఖ జిల్లా వైసిపి బిసి కమిటీ సెక్రటరీ పిఎన్ మూర్తి పట్నాయక్ మాట్లాడుతూ వైసిపి తోనే తమ శిష్టకరణ కులానికి మేలు జరుగుతుందని బలంగా నమ్ముతున్నామని అందుకే ఉత్తరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు గారికి బేషరతు మద్దతు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పిలి గణేష్ పట్నాయక్, 42వ వార్డు వైసిపి సోషల్ మీడియా ఇంచార్జీ పాట్నూరు చందన్ పట్నాయక్, మరియు శిష్టకరణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనం భూమి కొట్టేయడానికే జగన్ కొత్తచట్టం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం ( ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023) పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక చీకటి చట్టాన్ని తీసుకువచ్చారని జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే ఈ చట్టం ద్వారా రైతుల భూములను బలవంతంగా లాగేసుకుంటారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు.మంగళవారం ఉదయం అనకాపల్లి మండలం మార్టూరు, మాకవరం, గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం లో చెరువు పనులు చేస్తున్న రైతులతో సమావేశమై ఆస్థి మీది దీనిపై జగన్ పెత్తనం ఏంటి అని రైతులను ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన కొత్త చట్టం ప్రకారం భూములు అమ్మాలన్న కొనాలన్నా టైటిల్ రిజిస్టర్ అనుమతి కావాలని ఇంతకుముందు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్ళేవారమని ఇప్పుడు రెవెన్యూ అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చెయ్యాలని అటువంటి దిక్కుమాలిన చట్టం జగన్మోహన్ రెడ్డి తెచ్చారని భీశెట్టి మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టైటిలింగ్ యాక్ట్,రీ సర్వే,ఈ స్టాంపింగ్ విధానాల పేరుతో రైతులను,భూమి హక్కు దారులను ఇబ్బందులు గురిచేస్తోందని పట్టాదారు పాస్ పుస్తకం పై జగన్ మోహన్ రెడ్డి బొమ్మ ఏసుకొనే అధికారం ఎవరిచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి గా మరోసారి జగన్మోహన్ రెడ్డి వస్తే రాష్ట్రంలో ని ప్రజల భూములు లాగేసుకుంటారని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు శుద్ధ అబద్ధాలు చెపుతున్నారని దేశంలో మరో రాష్ట్రంలో ఈ చట్టం అమలులోకి వచ్చిందని ధర్మాన చెప్పగలరా అని భీశెట్టి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ చట్టం రాష్ట్రంలో అమలు చెయ్యమని ఎందుకు బహిరంగంగా చెప్పలేకపోయారని మంత్రి ధర్మాన ప్రసాదరావు రైతులను తప్పుతోవ పట్టించ్చొద్దని భీశెట్టి హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి కనుబుద్ధి నరసింగరావు, గిరిజన రైతు నాయకుడు లెంకల విశ్వేశ్వరరావు, కొలసాని రమణ, మాజీ మండల ఉపాధ్యక్షురాలు సలాది చంద్రవతి, శానపతి రవి, కొమ్మది దుర్గాప్రసాద్, అల్లం అప్పారావు , కరణంగా నాగేశ్వరరావు , అప్పలశ్రీను , మహేష్, దుర్గారావు,స్థానిక రైతు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై దాడులు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 28న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై రైడ్ లు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధి గొర్లపాలెంగ్రామ సమీపంలో పోలీసులు పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి ఒక కేసు నమోదు చేసి, 4గురు నిందితులను అరెస్టు చేసి, రూ.2,730 పడుకుందానగదు, 2 ద్విచక్ర వాహనాలు, రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో తమరానపాలెం గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై రైడ్ చేసి 6గురు నిందితులను అరెస్ట్ చేసి, రూ.1,480/- నగదు, 3 పందెం కోళ్ళు, కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ.ఎల్.పురం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి రూ.1,270/- నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 89 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.17,380 రూపాయ లు విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 9మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,798 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,908 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 15 కేసులు నమోదు చేసి, 11 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని,22 లీటర్ల అక్రమ మద్యం, 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని,4,480 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు.

ఎస్పీ గారి ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.



# వేసవి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేసవి కాలంలో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, రైల్వే ఎస్ఎంవి బెంగుళూరు - సంబల్పూర్ మరియు సూరత్-బ్రహ్మపూర్ మధ్య ప్రత్యేక రైళ్లను క్రింది షెడ్యూల్ ప్రకారం నిర్ణయించింది.

**సంబల్పూర్ - ఎస్ఎంవి బెంగళూరు - సంబల్పూర్ మధ్య ప్రత్యేక రైళ్లు**

1. రైలు నెం. 08321 సంబల్‌పూర్ - ఎస్ఎంవి బెంగళూరు ప్రత్యేక రైలు సంబల్‌పూర్‌లో గురువారం 09.05.2024 & 16.05.2024 తేదీలలో 18.45 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 04.55 గంటలకు దువ్వాడ చేరుకుని 05.00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. 23.30 గంటలకు (02 పర్యటనలు)

2. తిరుగు దిశలో రైలు నెం. 08322 ఎస్ఎంవి బెంగళూరు - సంబల్‌పూర్ ప్రత్యేక రైలు ఎస్ఎంవి బెంగళూరు నుండి 11.05.2024 & 18.05.2024 శనివారాల్లో 01.30 గంటలకు బయలుదేరుతుంది, ఇది దువ్వాడకు 20.30 గంటలకు చేరుకుంటుంది మరియు 20 గంటలకు 35 గంటలకు బయలుదేరుతుంది. మరుసటి రోజు 06.30 గంటలకు (02 ట్రిప్పులు)

స్టాప్‌లు: ప్రత్యేక రైళ్లు బార్‌ఘర్ రోడ్డు, బలంగీర్, తిట్లాఘర్, కేసింగ, మునిగూడ, సింగపూర్ రోడ్, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, దువ్వాడ, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, గూడూరు, ఒంగోలు, గూడూరు, తిరుపతి, గూడూరులో స్టాప్‌లు ఉన్నాయి. , జోలార్‌పేట్టై, కృష్ణరాజపురం.

కూర్పు: ఈ జతల రైళ్లలో 2వ తరగతి లగేజీ కమ్ దివ్యాంజన్ కోచ్ - 1, బ్రేక్ వాన్ కమ్ మోటర్ కార్-1, జనరల్ సెకండ్ క్లాస్ - 4, స్లీపర్ క్లాస్ - 15, 3వ ఏసీ - 1 ఉంటుంది.

**వేసవి ప్రత్యేక రైళ్లు సూరత్- బ్రహ్మపూర్-సూరత్**

1. రైలు నెం. 09069 సూరత్ -బ్రహ్మపూర్ స్పెషల్ సూరత్‌లో 01.05.2024 నుండి 26.06.2024 వరకు బుధవారాల్లో 14.20 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 14.00 గంటలకు రాయగడ చేరుకుని 14.05 గంటలకు బయలుదేరుతుందిబీ విజయనగరం 16.15 గంటలకు మరియు 16.40 గంటలకు బయలుదేరుతుంది శ్రీకాకుళం రోడ్డు 17.38గం మరియు 17.40గంటలకు బయలుదేరుతుంది మరియు గురువారం 20.15 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది. (09 పర్యటనలు)

2. తిరుగు దిశలో రైలు నెం. 09070 బ్రహ్మపూర్-సూరత్ స్పెషల్ గురువారం 02.05.2024 నుండి 27.06.2024 వరకు బ్రహ్మపూర్ నుండి 22.00 గంటలకు బయలు దేరుతుంది, ఇది శ్రీకాకుళం 00.03 గంటలకు (అర్ధరాత్రి) చేరుకుని 00.05 గంటలకు బయలు దేరుతుంది విజయనగరం 01.05గం మరియు బయలుదేరు 01.30గం రాయగడ 03.45 గంటలకు మరియు 03.50 గంటలకు బయలుదేరి శనివారాల్లో 06.30 గంటలకు సూరత్ చేరుకుంటుంది. (09 పర్యటనలు)

స్టాప్‌పేజ్‌లు: నందుబార్, ధరన్‌గావ్, జలగోన్, భుసావల్, అకోలా, వార్ధా, నాగ్‌పూర్, తుమ్సర్ రోడ్, గోండియా, దుర్గ్, రాయ్‌పూర్, మహాసముంద్, ఖరియార్ రోడ్, కాంతబంజి, టిట్లాగర్, కేసింగా, మునిగూడ, సింగపూర్ రోడ్, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి రోడ్డు, సూరత్ మరియు బ్రహ్మపూర్ మధ్య పలాస

కూర్పు: 01- 1వ ఏసీ కమ్ 2వ ఏఎ 02- 2rdAC కోచ్‌లు 06- 3 కోచ్‌లు 08- స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 03- జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు & 01-దివ్యగన్ కమ్ సెకండ్ క్లాస్, 01- బ్రేక్ వాన్ కమ్ జనరేటర్ కార్.

ఈ ప్రత్యేక రైళ్లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# పెందుర్తిలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను జయప్రదం చేయండి



పరవాడ, (విశాఖ సమాచారమ్): నేడు పెందుర్తి జంక్షన్ లో సాయంత్రం 4 గంటలకు ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు మరియు అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ఆధ్వర్యం జరిగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర భారీ బహిరంగ సభకు పరవాడ మండలం తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని. సభను జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న కోరారు.

# బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం కూటమికే సాధ్యం

## బూత్ కన్వీనర్ బొడ్డేడ. మురళి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 232 బూత్ లో ఉన్న లలిత నగర్ ప్రాంతంలో తెలుగుదేశం జనసేన,బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్ ల గెలుపు కొరకు తెలుగుదేశం బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి,జనసేన బూత్ కన్వీనర్ సూరిశెట్టి రాముడు శివ ఇంటింటా ప్రచారం నిర్వహించి అక్కడ మహిళలకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చే బాబు సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు రైతులకు యువతకు వివరించారు. .కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ 4000 రూపాయలు గెలిచిన నెల నుండి నేరుగా మీ ఇంటి వద్దకే వచ్చి ఇస్తారని మురళి అన్నారు.ప్రతి రైతుకు 20,000 ఆర్థిక సాయం ప్రతి ఏటా రైతు ఖాతాలో జమ చేయబడుతుందని 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కనిపిస్తారని అప్పటివరకు

నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి వస్తుందని మురళి అన్నారు.మహాశక్తి పథకం కింద తల్లికి వందనం ప్రతి విద్యార్థికీ ఏడాదికి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు 15,000 రూ.లు నేరుగా తల్లి ఖాతాలోకి జమ చేయబడుతుందని అడబిడ్డ నిధి కేంద్ర 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు నేరుగా వారి ఖాతాలోకి జమ చేస్తారని మురళి అన్నారు.అంతేకాకుండా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇచ్చే మహిళ పక్షపాతి ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని మురళి అన్నారు.బీసీలకు రక్షణ చట్టం చేసి వారికీ అన్ని విధాలా అండ ఉండే ఏకైక ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని మురళి,రాముడు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ఈశ్వరరావు కర్రీ రాజు కర్రీ సన్యాసప్పారావు కర్రీ శివ సూరిశెట్టి నాగు,పెతకంశెట్టి రమణబాబు,మళ్ళ జనార్దన్ రావు, పెంటకోట గణేష్ పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గెలుపు మనదే





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముందుందని, అనకాపల్లి మండలం కోడూరు గ్రామం, అక్కిరెడ్డిపాలెం పంచాయతీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అన్నారు 15సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రజలకి పథకాలు అందించడంలో విఫలమయ్యారు.600 పథకాలు ప్రవేశపెట్టి ఏ పథకమైనా ప్రజలకు పూర్తిస్థాయిలో అందిందా అని మీరందరూ ఒకసారి గుండెల మీద చేయివేసుకొని గుర్తు చేసుకోవాలని అన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో పథకాలన్నీ పూర్తిస్థాయిలో ఇస్తూ మరికొన్ని పథకాలు అమలు చేసే విధంగా అందిస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే శక్తి లేక అన్ని పార్టీలు కలిసి అతనిపై కుట్రలు పన్నుతున్నాయని, ఈసారి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోపోతే మనకు మనుగడ ఉండదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతమ్మ,రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి అసెంబ్లీ పరిశీలికులు కాశీ విశ్వనాథం,ఎంపీపీ గొర్లి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందా, కోడూరు సర్పంచ్ సేనాపతి శ్రీను,నారిపిన్ని ప్రసాద్, సిరంశెట్టి అప్పలరాజు, ఆమిటి ధనలక్ష్మి, అంజలీనా, పంతం శ్రీనివాసరావు, బోయినపల్లి వెంకటరావు, రేమర్ల సత్య రావు, అక్కిరెడ్డి శ్రీనివాస్, రేమర్ల వెంకట అప్పారావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ప్రవర్తనా నియమావళిని పాటించాలి



విజయనగరం: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్పై అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ పాల్గొని అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రతీ అభ్యర్థి ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ రోజు నుంచి మే 7 వరకు ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీని చేపట్టినట్టు తెలిపారు. ఈ స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్లను కూడా అందజేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎటువంటి పార్టీ గుర్తు గానీ, రంగు, పేరు లేకుండా మాత్రమే అనధికారికంగా ఓటరు స్లిప్పులను పంచుకోవచ్చునని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపల ఎక్కడా పార్టీ బూత్‌లను ఏర్పాటు చేయకూడదన్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. డమ్మీ బ్యాలెట్ పత్రాలను ప్రచురించేటప్పుడు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. అంధులకోసం బ్రెయిలీలో కూడా నమూనా బ్యాలెట్ పత్రాలను పోలింగ్ బూత్‌లవద్ద ఉంచుతామన్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఇవిఎంలను ర్యాండమైజేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని, మే 1న రెండో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, ఆబ్‌సెంటీ ఓటింగ్ ప్రక్రియలను వివరించారు. హోమ్ ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లేటప్పుడు అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్స్ తమతోపాటు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని స్పష్టం చేశారు. పత్రికలు, టివిల్లో ఎన్నికల ప్రచార ప్రకటనలకు ఎంసిఎంసి నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో వ్యక్తిగత దూషణలు చేయకూడదని, కించపరిచేలా మాట్లాడకూడదని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను, జంతువులను ప్రచారంలో వాడ కూడదని చెప్పారు. మే 11వ తేదీ సాయంత్రం నుంచీ నిబంధనలు మరింత కఠినంగా ఉంటాయని, ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ, జిల్లాలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే, చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఉల్లంఘనలపై సి-విజిల్ లేదా ఇతర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆర్‌ఓలకు గానీ లేదా నేరుగా తమకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇవిఎంలపై ఎటువంటి అపోహలు వద్దని, వాటిని ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదని ఇప్పటికే నిరూపణ అయ్యిందని, న్యాయస్థానం కూడా నిర్ధారించిందని తెలిపారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ వివరించారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు వరకు ఖర్చు చేయవచ్చునని తెలిపారు. పోటీ చేసే ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ప్రత్యేక సమావేశం మంగళవారం చినగదిలి రూరల్ మండలం MRO office ప్రాంగణం దగ్గర గల ప్రభుత్వ బాలికల వసతి గృహం ఆవరణ లో నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక. గౌరవ కార్యదర్శి నర వ ప్రకాశ రావు మాట్లాడుతూ కొవిడ్ తరువాత బాల కార్మికుల సంఖ్య పెరిగిందని.ఈ వ్యవస్థ నిర్మూలనకు అంతా కలిసి పనిచేయా లని బాల లను కార్మికులు గా మార్చ వద్దని వారిని చదివించ్చా.లని కోరారు.చదువు కొనే వయసు కల వారు కేవలం చదువు కు మాత్రమే పరిమితం కావాలని.పను లకు వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చే సుకోకూడ దని హితవు.పలికారు చదువే బాల.కార్మిక వ్యవస్థ నిర్మూలనకు మార్గమని . విద్యా హక్కు చట్టం పూర్తి స్థాయి లో అమలు చేయాలని కోరారు....సంస్థ తరపున బాలకు పుస్తకాలు అందజేశారు సమావేశం లో సంస్థ సభ్యులు ఛాట్ల బాబురావు రెడ్డి...హుస్సేన్...గృహం అధికారిని ఏ వి.సునీత..గృహం సిబ్బంది రమణమ్మ...సరస్వతి... మున్ని. సా...కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ని ఓడించకపోతే నా పేరు మార్చుకుంటా: ముద్రగడ చాలెంజ్



పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఓటమి ఖాయమని... ఆయనను ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని కాపు నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగులు వేసుకుని వచ్చే వారిని ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్రం చంద్రబాబు జాగీరు కాదని చెప్పారు. మన దగ్గరకు వచ్చిన వారికి మర్యాద చేయడాన్ని తన తండ్రి నేర్పారని... మా ఇంటికి ఎవరు వచ్చినా భోజనాలు పెడతామని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎవరినీ దగ్గరకు రానివ్వరని... కనీసం తన వద్ద పనిచేసే డైరెక్టర్లకైనా కప్పు కాఫీ ఇచ్చారా? అని ప్రశ్నించారు.

వాళ్ల ఇంట్లో పది మంది ఉన్నారని... ఎవరి బర్త్ డే వచ్చినా వాళ్లింటికి కేకుతో పాటు, భోజనాలన్నీ ప్రొడ్యూసర్లు పంపించాలంట అని ముద్రగడ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేక్ నుంచి ఫుడ్ వరకు నిర్మాతే భరించాలట అని అన్నారు. కాఫీ ఇవ్వడానికి కూడా పవన్ కు మనసు రాదని... ఆయనకు డబ్బే ప్రాణమని చెప్పారు. ఇతరులను గౌరవించే గుణం తనకు ఉందని అన్నారు.

కష్టమొస్తే మాట్లాడటానికి ఎవరికైనా ఫోన్ నెంబర్ ఇచ్చారా? అని పవన్ ను ముద్రగడ ప్రశ్నించారు. ఎవరినీ ప్రేమించరు, ఎవరినీ దగ్గరకు రానివ్వరని అన్నారు. పవన్ ను నమ్ముకుని నాశనమయ్యామని ఆయన పార్టీలో ఉన్నవారే అంటున్నారని చెప్పారు. రైతుల కోసం చందాలు వసూలు చేశామని చెపుతున్నారని... ఏ రైతుకు ఎంత ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. టికెట్లు కూడా అమ్ముకున్నారని అంటున్నారని చెప్పారు. పవన్ కు సినిమా ఆదాయం కంటే... రాజకీయాల్లో ఆదాయమే ఎక్కువని మీ సన్నిహితులే చెపుతున్నారని అన్నారు. పవన్ ఎవరికీ పెట్టరని, పెట్టమని చెప్పినా ఆయనకు నచ్చదని ఎద్దేవా చేశారు. తనను ఉప్మా, కాఫీ అనడానికి సిగ్గులేదూ? అని అన్నారు.

# హిందూసాంప్రదాయంలో ముత్తైదువ అలంకారం

## అంతరార్థ రహస్యాలు

హిందుమహిళలకుమాత్రమె..!ముత్తయిదువ లక్షణాలు మొత్తం అయిదు అలంకారాలు. ఉన్న స్త్రీని "ముత్తైదువ" అంటారు..!

అవి కాళ్ళకిపట్టీలు మెట్టెలు..! చేతులకి గాజులు..! మెడలో మంగళసూత్రం..! తలలో పువ్వులు..! చివరగానొసటన అంటే..!కనుబొమ్మలమధ్యసింధూరంకానీ..!కుంకుమ కానీ..!

**మొదటగా కాళ్ళకు పట్టీలుమెట్టెలు ఎందుకో చూద్దాం:-**

కాళ్ళలో ఉండే "సయాటికా నెర్వ్" మోకాళ్ళ దగ్గర నుంచి కింది వైపుకి "టిబియా" లేదా "టైబియా" అని పిలవబడుతుంది..!

ఇది తిరిగి పాదపు గుత్తి వరకు వచ్చిన తర్వాత..!

రెండు రకాలైనటువంటి బ్రాంచెస్ గా విడిపోతుంది..!

ఒక శాఖ వేళ్ళ చివరి వరకు వెళ్లి అక్కడ చిన్న చిన్న శాఖలుగా అంతమైతే..!

మరొక శాఖ వెనకాల మడమ వరకు వెళ్లి అక్కడ అంతమవుతుంది..!

అంటే వేళ్ళ చివరలో ఇంకా మడమల చివర్లో "టిబియా" శాఖ తాలూకు నాడీ అంత్యాలు ఉంటాయి..! ఈనాడి నేరుగా కటివలయం దగ్గర ఉన్న గర్భాశయ మరియు మూత్రాశయ నాడులతో సంబంధాన్ని కలిగి ఉంది..!

అంటే స్త్రీలలో వారు ధరించేటువంటి పట్టీలు..! ఇంకా కాలి మెట్టెలు..! ఇవన్నీ కూడా..! ఈ "టిబియా నాడిని" రాపిడి లేదా ఒత్తిడి ద్వారా ప్రేరేపించి..! తద్వారా..! మూత్రాశయ నాడులను గర్భాశయ నాడులను కూడా ప్రేరేపిస్తాయి..!

ఫలితంగా వారిలో గర్భాశయ మరియు మూత్రాశయ పనితీరు అనేది చురుగ్గా ఉంటుంది..!

గర్భాశయం పనితీరు బాగుండటం వల్ల..! బిడ్డను మోయడానికి సుఖప్రసవానికి కూడా సులువుగా ఉంటుంది..! అలాగే మూత్రాశయ పనితీరు బాగుండటం వల్ల..! ఎప్పటికప్పుడు దేహంలో నిల్వ ఉండకుండా..! మూత్రం మొత్తం బయటికి వెళ్లిపోతుంది..!

**ఇంకారెండవ అలంకార లక్షణం గాజులు:-**

గాజులు అంటే కేవలం మట్టి లేదా గాజు లేదా బంగారం గాజులు మాత్రమే ఈరోజుల్లో వేసుకునే ప్లాస్టిక్ గాజులు ఎంతమాత్రం కాదు..!

మన చేతి మణికట్టు దగ్గర "రేడియల్ నెర్వ్" అనే నరం నేరుగా గుండె యొక్క నరాల తోటి అంటే..! గుండె స్పందనకి సంబంధించిన నరాల తోటి సంబంధాన్ని కలిగి ఉంటుంది..!

వైద్యులు నాడీ స్పందన కూడా దీని తోటే గమనిస్తూ ఉంటారు..! ఈ నరం మన శరీరంలో పెరిగే లేదా తగ్గేటటువంటి "బ్లడ్ ప్రెజర్" అంటే రక్త పోటుని అదుపులో ఉంచుతుంది..!

అంటే దీనికి మసాజ్ చేయడం ద్వారా రక్తపోటును కూడా అదుపులో ఉంచుకోవచ్చు..!

అందుకనే స్త్రీలలో గాజులను వేసుకోవడం అనేది ఆనవాయితీగా ఉంటూ వొచ్చింది..! అయితే ఇక్కడ మీకు ఒక అనుమానం కలగాలి గాజులు అనేవి మరి పురుషులు వేసుకోరు కదా..! వారికి రక్తపోటు అవి రావా అని...!పూర్వకాలం నుంచి కూడా వారు పొలం పనులు లేదా శారీరక శ్రమ అనేది ఎక్కువగా చేయడం వల్ల..! ఒకరకంగా చెప్పాలంటే తిండికి సరిపడా పని ఉండడంవల్ల..! వారిలో కొవ్వుశాతం చాలా తక్కువగా ఉండేది..! దానివల్ల బ్లడ్ ప్రెషర్ కూడా తక్కువగా ఉండేది..!

అందువల్ల వారికి గాజులు అవసరం అనేది లేకుండా పోయింది..! అయితే వారిలో కూడా కొంతమందికి రక్తపోటు సమస్యలు ఉన్నవారికి..! వెండి లేదా బంగారం లేదా రాగితో చేసినటువంటి కడియం ధరించమని చెప్పడం జరిగింది..!

ఈ లోహాలతో చేసినవి శరీరానికి వేడిని గ్రహించి చల్లగా ఉంచుతాయి..! అందునా పొలం పనులు కాయకష్టం చేసే వాళ్ళు కాబట్టి గాజులు వేసుకుంటే పగిలిపోతాయి అనే ఉద్దేశంతో వీళ్ళకి కేవలం కడియాలలా ధృఢంగా ఉన్నవాటిని మాత్రమే సిఫార్సు చేయడం జరిగింది..! ఈనరం దాని యొక్క పనితీరు గురించి తెలియాలి అంటే..!

**మూడవది:-** మెడలోమంగళసూత్రం దీని చివరున్న బంగారంతో చేసిన లాకెట్స్ రాపిడివల్ల ఆడవాళ్లలో రొమ్ము క్యాన్సర్ అనేది రాకుండా ఉంటుంది..! అయితే మళ్ళా మీకు ఒక అనుమానం రావచ్చు మరి మగవాళ్ళ సంగతి ఏమిటి అని మగవాళ్ళు రొమ్ము క్యాన్సర్ కి సహజంగానే నిరోధక వ్యవస్థను కలిగి ఉంటారు..! కాబట్టి మగవారిలో రొమ్ము సంబంధిత క్యాన్సర్ అనేది చాలా తక్కువ..! ఒకరకంగా చెప్పాలంటే అసలు ఉండనే ఉండదు..!

ఈ రొమ్ము క్యాన్సర్ రాకుండా బంగారంతో చేసినటువంటి లాకెట్ల తాలూకు రాపిడి అనేదిఉపయోగపడుతుంది..!ఇంకా చెప్పాలంటే స్నానం చేసే సమయంలో..! దీనిపై నుంచి వచ్చేటటువంటి వేడి నీరు ప్రవహించడం వల్ల చర్మ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి..! క్యాన్సర్ కి ట్రీట్మెంట్గా బంగారం ఉపయోగపడుతుందని ఈమధ్యనే తెలిపిన పరిశోధన కూడా గమనించవచ్చు..!

**ఇక నాల్గవది :-**

తలలో పూవులు వీటి నుంచి వచ్చే సువాసనల వలన మనసు ప్రశాంతంగా ఉండడమే కాకుండా ఒక రకమైన పాజిటివ్ ఎనర్జీ కూడా వస్తుంది..! కలయికసమయంలో కూడా ఇవి ఇద్దరి మధ్య ఆకర్షణకు తోడ్పడుతాయి..!

**ఇక అయిదవది:-**

చివరిది నొసటన సింధూరం..! పూర్వపు రోజుల్లో దీనిని సొంతంగా కుంకుమ రాయి నూరుకొని దానికి రేడియం పౌడర్ కలిపి రెండు కనుబొమ్మల మధ్యలో అలంకరించుకునే వారు..! ఆయుర్వేదం ప్రకారం..! మనిషి శరీరంలో ఉండే ఏడు చక్రాలలో మొదటి చక్రమైన ఆజ్ఞాచక్రం పై ఒత్తిడి కలుగచేయడం ద్వారా మనస్సును అదుపుచేయడం ప్రశాంతంగా ఉండడం జరిగేది..!

ఇవే కాకుండా "సైనస్" రాకుండా "ముక్కుపుల్లను"..! చెవిపోట్లు దరికి చేరకుండా..! చెవి పోగులనూ ధరించేవారు..! అవే పద్ధతులు నేటికీ పాటించడం ద్వారా..! కొన్ని రకాల వ్యాధులకు సహజంగా నిరోధాన్ని డెవలప్ చేసుకుని..! సంపూర్ణ ఆరోగ్యంతో చక్కగా జీవనం కొనసాగించుకోవచ్చు..!

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైద్య ఆరోగ్యశాఖ జోనల్ మేనేజర్ శాంతిప్రభ మంగళవారం పార్వతీపురం మండలం బందలుప్పి పి.హెచ్.సి ని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రికార్డులను, మందుల నిల్వలను, ల్యాబ్, వార్డులు, పరిశీలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతున్నటువంటి రోగులతో మాట్లాడి వారికి అందితున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాదులున్న వారు, వయోవృద్ధులు వారి ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారికి కావలసిన రక్త పరీక్షలు చేసి వారికి అవసరం అయిన మందులు ఇవ్వాలి అన్నారు. సిబ్బందికి పలు సూచనలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు విలు అయినంత వరకు బయటకు రావద్దునీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు డా. తిరుమల ప్రసాద్, ఇ.ఓ తిరుపతి, శ్రీరాములు, సూపర్ వైజర్ జయగౌడ్, నాగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏయూలో శ్రీశ్రీ 114 వ జయంతి వేడుకలు

## సమాజాన్ని చైతన్యపర్చిన మహా జ్వాల శ్రీశ్రీ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో శ్రీశ్రీ 114 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని చైతన్యపర్చిన మహా జ్వాల శ్రీశ్రీ అన్నారు.ఆయన కవిత్వం భావోద్వేగంతో కూడి మట్టి మనుషుల జీవనాన్ని దర్శింపజేయగల శక్తి ఉందన్నారు. మంత్రతంత్రాలలో సమాజం నడవదని శ్రమైకజీవన సౌందర్యంతోనే సాధ్యమౌతుందని తన కవితలో నిరూపించిన దార్శనికుడన్నారు. మహా ప్రస్థానం, మరో ప్రస్థానం వంటి కావ్యాలలో గేయాలు ఎంతో మందిని కదిలించి కవిత్వం వైపు నడిపించి చాలా మందిని కవిగా నిలబెట్టాయన్నారు. శ్రీశ్రీ కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి సమాజాభ్యు దయానికి కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకున్నారన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ,బూర్జువా సమాజాన్ని కూకటివేళ్ళతో కదిలించి వేసి శ్రామిక సమాజం వెల్లివిరియాలని పిలుపునిచ్చారన్నారు.

శ్రీశ్రీ అంతర్జాతీయ కవియని,నిత్య చైతన్యశీలియని సమాజానికి కనువిప్పు కలిగించిన మహా శక్తియని కొనియాడారు.సభానంతరం బైలపూడి అమర్నాధ్,కాళ్ళ సత్య, పూర్ణ, నాగదీపిక, అంజలి ,దిలీప్ కుమార్ మొదలైన విద్యార్థులు కవితాగానం అందజేశారు.విజేతలైన యస్ దిలీప్ కుమార్, యం.అంజలికి బహుమతులు అందించారు.ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర విద్యార్థి సిరిశెట్టి దిలీప్ కుమార్ శ్రీశ్రీ చిత్రపటాన్ని తెలుగు విభాగానికి అందజేసారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు వెలమల సిమ్మన్న,డా అయ్యగారి సీతారత్నం,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి, డా కట్టెపోగు రత్నశేఖర్, డా.పెండ్యాల లావణ్య ,డా ఆతుకూరి వెంకటేశ్వర్లు, సింహాచల ఆలయ కమిటీ సభ్యులు జి శ్రీను ,పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరేశ్వర్ హత్య కేసులో వైసీపీ నేతను అరెస్టు చేయకపోవడం సరికాదు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: కంచర్ల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చుసిన అరాచకాలు, హత్య రాజకీయాలు నిత్యం జరుగుతున్నాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ అన్నారు. మంగళవారం విశాఖ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరిలోవలోని దళిత యువకుడు అమరేశ్వర్ పై జరిగిన దారుణం విషయములో కనీసం చర్యలు తీసుకో పోవడం సరికాదు అన్నారు. వైసీపీ నేతగా చెప్పుకునే మహిళ దళిత యువకుడు ను ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి అతని నుండి డబ్బు తీసుకొని మరి కొంత మందిని చేరిస్తే వారికి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ సుమారుగా మూడు కోట్ల రూపాయిలు వసూలు చేసుకొని, తీరా ఉద్యగం ఇవ్వకుండా సేవ చేసుకునే ఇతడిని ఇబ్బంది పెట్టి అక్రమ సంబంధం అని చెప్పి హత్య చేసి నడి రోడ్ పై పడేసారు. అధికారం ఉంది కాదా అని పోలీసులను అడ్డు పెట్టుకొని ఈ హత్యను మరో కోణంలో మార్చేలా చేస్తున్నారని ఆరోపించారు.ఈ కేసు విషయంలో బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయకపోతే డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు.దళిత యువకుడు అమరేశ్వర్ను సినీ పక్కిలో వైసిపి నేతలు రాళ్లతో కొట్టి చంపేశారని ఆరోపించారు. నేరం చేసినది వైసిపి మహిళ నాయకురాలని పదేపదే చెప్తున్నా నేటికీ పోలీసులు ఆమెపై కనీస చర్యలు తీసుకోలేదని ఈ కేసు విషయంలో ఆమెకు సహకరిస్తున్న విశాఖ ఎంపీ సత్యనారాయణ తో పాటు ఆయన అనుచరుడు జీవిలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడు పై ఇంతటి ధర్నానికి పాల్పడిన వైసిపి నేతలపై ఏం చర్యలు తీసుకుంటారని సీఎం జగన్ మోహన్ రెడ్డిని కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రశ్నించారు. గతంలో దళిత యువకులపై దాడులు జరిగితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి పోరాటం చేశారని వారికి శిక్ష పడేవరకు పోరాటం కొనసాగించారని విషయాన్ని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఈ కేసు విషయంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పార్టీలకు అతీతంగా అమరేశ్వర్ కుటంబం కోసం చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేస్తున్నట్లు మూర్తి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగానే అచ్యుతరావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ ఆయా కుటంబానికి ఆర్థిక సాయంతో పాటు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు. తన కోసం నిత్యం కష్టపడి పనిచేసే వ్యక్తుల కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని, అమరేశ్వర్ తన ట్రస్టులో పనిచేసిన వ్యక్తి కావడంతో ఆయన కోసం తాను ఇంతటి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితురాలను అరెస్టు చేయకపోవడం పోలీసుల వైపల్యంగా భావిస్తున్నానని, ఇప్పటికైనా నిందుతులను ఆరెస్టు చేసి ఆయా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై వైసీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా నేటికి ఎవ్వరూ స్పందించలేదని, బాధిత కుటుంబాన్ని స్థానిక వైసీపీ నేతలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ నేటికి పరామర్శించకపోవడం సరికాదున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి కూటమి పార్టీ నేతలంతా తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. పోరాటం వారు కూడా ముందుకు రావడం బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం తనకు ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేత పోతన రెడ్డి, బిజెపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మురళీమోహన్ రాజు జనసేన పార్టీ నాయకులు నాగలక్ష్మి, పోతు వెంకటప్రసాద్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల గాండ్ల తెలకుల తో కొణతాల ఆత్మీయ సమావేశం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా అఖిల గాండ్ల తెలకల సంక్షేమం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రామకృష్ణ కి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.వీరికి సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ చిన్నప్పుడు గానుగ నూనెను తీసే పద్ధతి చాలా బాగుండేదని ఈరోజు కులవృత్తులన్నీ కూడా విచ్ఛిన్నం అయిపోయాయని ఇప్పుడున్న పద్ధతి వల్ల నాణ్యత లోపిస్తుందని పూర్వకాలపు పద్ధతిలోనే మనం గానుగ ఆడే నూనెను వాడితే మంచి ఆరోగ్యకరంగా ఉంటామని తెలుపుతూ చిన్ననాటి స్మృతులను గుర్తు చేశారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని మీరు తెలిపిన సమస్యలు రేపు జరగబోవు ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం కచ్చితంగా ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని రాష్ట్రానికి నాయకత్వం కలిగినటువంటి నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతారని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ సమస్యలే కాకుండా రాష్ట్రం కూడా ఎంతో అభివృద్ధి దిశలో తీసుకెళ్లేందుకు పవన్ కళ్యాణ్ ప్రణాళిక సిద్ధం చేశారని కచ్చితంగా మేము మీ సమస్యలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించే దశగా మరొకసారి మీ నాయకులతో చర్చించి కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ప్రస్తుత పరిపాలన ఎలా ఉందో మీరు అందరూ చూస్తున్నారని పథకాలు పేరుతో పది రూపాయలు మనకు ఇచ్చి 20 రూపాయలు మన దగ్గరనుంచి టాక్స్ ల రూపంలో అలాగే నిత్యవసర ధరల రూపంలో మన దగ్గర నుంచి లాక్కుంటున్నాడని తెలిపారు. కనుక ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణకి గాజు గ్లాస్ గుర్తుపై అలాగే ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రాజపూడి కోటేశ్వరరావు , అధ్యక్షులు గండేపల్లి వెంకట్రావు , కోశాధికారి కొమ్మనాపల్లి వాసుదేవరావు , ఇలేటి రామకృష్ణ, ఇంజరపు జ్ఞానేశ్వర్ రావు , చింతల శ్రీను, దూది రాజేష్ , కోటిపల్లి కొండబాబు , సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బ్రాహ్మణ, దేవాలయ పరిరక్షణే కూటమి ధ్యేయం: గణేష్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రాహ్మణ, దేవాలయ రక్షణే మా ధ్యేయం గా టీడీపీ- బీజేపీ- జనసేన కూటమి మేనిఫెస్టో సిద్ధం చేసిందని బ్రాహ్మణ సాధికార కమిటీ విశాఖ కన్వీనర్ వంగూరి గణేష్ హర్షం వ్యక్తం చేసారు. ఉమ్మడి కూటమి మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టో లో కీలక మైన దేవాలయాలు బ్రాహ్మణుల సంక్షేమం పై అయన స్పందించారు. సమాజం శ్రేయస్సు గా ఉండాలంటే హిందూ దేవాలయ వ్యవస్థ వైభవంగా ఉండాలన్నారు. అలాంటి కార్యాచరణ కు ఈ ఉమ్మడి కూటమి నడుం బిగించిందన్నారు. సర్వేజనా సుఖినో భవంతు అనే బ్రాహ్మణుడు ప్రశాంతం గా జీవనం సాగిస్తే సమాజం కూడా ఏంటో వృద్ధి చెందుతుందన్నారు.

గత ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను దోచుకు తిన్నాయని, హుండీ లోని ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు వేసుకుని, ఇతర మతాలవారు అవసరాలకు పంచి పెట్టాయని మండిపడ్డారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకే ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు, ప్రయివేట్ దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం ఉండేలా చట్టం, వార్షిక ఆదాయం రూ.50 వేల పైబడి ఉన్న ఆలయాల్లో అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలుకుపెంపు, వార్షిక ఆదాయం రూ.50 వేల లోపు ఉన్న ఆదాయాల్లో పనిచేసే అర్చకులకు ధూప, దీప నైవేద్యం క్రింద రూ. 10 వేలు కు పెంచుతామన్నారు. తద్వారా ఆలయ వ్యవస్థ పునరుద్ధరిం చ బడుతుందన్నారు.

వైదిక , అగమ శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తామన్నారు.

తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూల అధరకాలైన వేయి కాళ్ళ మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ చెపడతామన్నారు.

దేవాలయాలకు పూర్తి రక్షణ కల్పిస్తానని, గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులకు బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడే విధంగా ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. దీని ద్వారా హిందూ దేవాలయాలపై దాడులు చేసేవారికి ఇకపై భయం పుడుతుందన్నారు.

పురోహితులను, వంట బ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించి, గౌరవి స్తామన్నారు. ప్రతి గ్రామం లోని బ్రాహ్మణ కుటుంబం ఆర్థిక స్వావలంబన పొందుతుందన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ని బలోపేతం చేస్తామన్నారు. బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందన్నారు.

తిరుపతి సహా అన్ని దేవాలయాల్లో అర్చకులతో పాటు ఒక బ్రాహ్మణుణ్ణి ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమిస్తామన్నారు. తద్వారా ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా ఉంటాయన్నారు.

బ్రాహ్మణులూ అపరకర్మలు చేసుకోదని, ప్రతి నియోజక వర్గంలో ఒక బ్రాహ్మణ భవనం కట్టించి ఇస్తామన్నారు. ఇంతవరకూ ఇలాంటి ఆలోచన ఏ ఒక్క ప్రభుత్వమూ చేయలేదన్నారు. దీని ద్వారా వైదిక సంప్రదాయం నిరాటంకంగా సాగుతుందన్నారు.

వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం పథకం క్రింద రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. వేద పాఠశాలలు విద్యార్థులతో పూర్తిస్థాయి లో నడుస్తాయన్నారు.

ఇది పూర్తిస్థాయి లో అమలు జరిగే విధంగా బ్రాహ్మణ సాధికార సమితి కృషి చేస్తుందన్నారు.

# పింఛన్ దారులకు తప్పని తిప్పలు



గత నెల సచివాలయాలు,
ఈనెల బ్యాంకుల్లో పింఛన్లు తీసుకోవాలి అంటే ఎలా
నేటినుండి పింఛన్‌లు పంపిణీ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): నేటి నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో మరలా పింఛన్ దారులకు కష్టాలు తప్పేలా లేవు. గత నెల సచివాలయాలుకు, ఈ నెల బ్యాంక్ లకు వెళ్లి పింఛన్ లో తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేయడం తో పింఛన్ దారుల పరిస్థితి మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా మారింది. గత నెల లో పింఛన్ దారులు అష్ట కష్టాలు పడి సచివాలయాలకు చేరుకొన్నా నిర్నీత సమయం కు పింఛన్లు అందక పోవడం తో ఎండలో కాపలా కాచుకొని వడదెబ్బకు చాలామంది పింఛన్ దారులు సొమ్మసిల్లి పోవడం జరిగింది. పైగా తాగడానికి కూడా నీరు లేకపోవడం తో వారు నానా అవస్థలు పడ్డారు. దీన్ని దృష్టి లో ఉంచుకొని ఎన్నికల సంఘము ప్రభుత్వం కు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దాని పర్యావసనం , మంచానికే పరిమితమైన వారు, రోగ గ్రస్థులు , బ్యాంక్ ఖాతా లేనివారికి ఇళ్ల వద్దనే పింఛన్ పంపిణీ ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం మిగతా వారు బ్యాంక్ లకు వెళ్లి పింఛన్లు తీసుకోవాలని చెప్పడం దారుణమని పింఛన్ దారులు వాపోతున్నారు. బ్యాంక్ లకు వెళ్లడం కత్తిమీద సామే అంటున్న వృద్ధులు బ్యాంక్ లకు వెళ్లాలంటే ఇద్దరిని తోడు తీసుకెళ్లాలను పైగా బ్యాంక్ ల్లో పింఛన్ సొమ్ము కోసంగంటల కొద్ది క్యూ లో నిలబడి పెన్షన్ సొమ్ము పొందడం ఎలా వారు ప్రశ్నిస్తున్నారు. దగ్గరలో ఉన్న సచివాలయాలకే వెళ్ళలేని స్థితి లో ఉన్న తాము సుమారు రెండు కిలోమీటర్ల దూరం లో ఉన్న బ్యాంక్ లకు మండుటెండలో, తీవ్రమైన వడగాల్పుల నడుమ ఎలా వెళ్ళ గలమని పింఛన్ దారులు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు వృద్ధులు నా అవ్వా తాతలు అంటూ ముఖ్యమంత్రి జగన్ వల్లమాలిన ప్రేమను వ్యక్తం చేస్తూ ఇలా పింఛన్ దారులపై ఎందుకు పగ సాధిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. పింఛన్లు కోసందూరం గా ఉన్న బ్యాంక్ లకు వెళితే ఎండ తీవ్రత వాడాగాల్పులతో తమ ప్రాణాలు పోతే అప్పుడు మా కుటుంబాలకు ఎవరు దిక్కని వారు ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్లు లేక పోతే మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయల సిబ్బంది తో ఇంటి వద్దనే పింఛన్లు అందజేయవలసిన ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా, సానుభూతి కోసం ప్రభుత్వం జగన్నాటకం ఆడుతున్నదని పింఛన్ దారులు అంటున్నారు. ఇప్పటికయినా పింఛన్ దారుల వెతలు అర్థం చేసుకొని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకొని అందరు పింఛన్ దారులకు నేరుగా ఉద్యోగులచే నేరుగా తమకు ఇంటి వద్దనే పింఛన్ లు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని పింఛన్ దారులు కోరుతున్నారు.

# పోలీసు శాఖలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులను సత్కరించిన డిజిపి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం నగర పోలీసు శాఖ నందు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన ఐదుగురికి (01 ఎ.సి.పి, 01 ఏ.ఎస్.ఐ, 01 ఏ.ఆర్ హెచ్.సి) అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ & అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ Dr. ఏ.రవి శంకర్, ఐ.పి.ఎస్., వారు తమ కార్యాలయంనకు ఆహ్వానించి, వారి కుటంబసభ్యులు మరియు పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐ.మోహన రావు, ఏ.సి.పి-02(ఎ.ఆర్), వై.రామా రావు,ఎ.ఎస్.ఐ-1515 (కంచరపాలెం ట్రాఫిక్ పి.ఎస్) పి.ఎస్.ఎ నరసింహ రావు, ఎ.ఆర్.హెచ్.సి-2421 పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా సి.పి ఏ.సి.పి-02 (ఎ.ఆర్) ఐ.మోహన రావు గారికి ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ముగ్గురి కుటుంబ సభ్యులతో మాట్లాడి , పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు, ముగ్గురికి శుభాకాంక్షలు తెలుపుతూ , కుటుంబ సభ్యులు , పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 82472 17279, 97040 12820, 94937 77390 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676